Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 180 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 22 - 2 - 2026


94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఉగ్ర ముప్పు హెచ్చరికల వేళ.. కశ్మీర్‌లో ఐఈడీని గుర్తించిన సైనికులు



**జమ్మూకశ్మీర్ :** ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా మత ప్రాధాన్యం కలిగిన ప్రాంతాల్లో ఉగ్రమూకలు దాడులకు ప్లాన్ చేస్తున్నట్టు నిఘా వర్గాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. పాక్ ప్రేరేపిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) దాడులకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐఈడీ బాంబులతో దాడులకు తెగబడే అవకాశం ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలు జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కుట్రను భగ్నం చేశాయి. గండేర్‌బాల్ జిల్లాలో రోడ్డు పక్కన ఓ బ్యాగులో మందుపాతర (ఐఈడీ)ను భారత సైన్యం గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ సాయంతో పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసినట్లు అధికారులు తెలిపారు. సఫాపోరా ప్రాంతంలోని కోహెస్తాన్ కాలనీకి సమీపంలోని గులాబ్ షేక్ మొహల్లా వద్ద రోడ్డుపక్కన ఐఈడీ ఉన్న బ్యాగును అధికారులు గుర్తించారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని, వాహనాల రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. అలానే మరికొన్ని ప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఏవైనా అనుమానాస్పద వస్తువులు ఏమైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు. ఉగ్ర ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో పోలీస్ బృందాలు, భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. ప్రముఖ నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోను : సీఎం చంద్రబాబు




**పల్నాడు జిల్లా, (రాజధాని వార్తలు):** ఏపీ శాసన మండలిలో వేంకటేశ్వర స్వామి ఫొటోలతో వైసీపీ సభ్యులు చేసిన నిరసనలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ అంశంపై వినుకొండ సభలో సీఎం మాట్లాడుతూ.. చెప్పులు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫొటోలను విసిరేశారని మండిపడ్డారు. శ్రీవారి విషయం బయట మాట్లాడకూడదని రెండు రోజులుగా ఆగానన్నారు. వేంకటేశ్వరస్వామి స్వయంగా తనను కాపాడారని.. వేంకటేశ్వర స్వామిని అపవిత్రం చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. శ్రీవారి లడ్డూను అపవిత్రం చేశారని చెబితే హెరిటేజ్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నారు. 'నేను ప్రాణం పోయినా తప్పు చేయను' అని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదానికి వాడింది నెయ్యే కాదని సిట్ చెప్పిందన్నారు. తప్పు చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తప్పును పక్క వాళ్లపై నెట్టే నీచులు కూడా ఉన్నారన్నారు. అలాంటి కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయం చేయాలా అని విమర్శించారు.

**జైలుకు వెళ్తానని ఊహించలేదు..**

తాను కూడా జైలుకు వెళ్తానని ఊహించలేదని.. నోటీసు ఇస్తే సమాధానం చెప్పేవాడినని సీఎం చంద్రబాబు అన్నారు. 'నా ప్రాణం పోయినా పరవాలేదు... రాష్ట్రం కోసం పోరాడతాను' అని చెప్పుకొచ్చారు. చాలా మంది తాను జైల్లో నుంచి ప్రాణాలతో బయటకు రారని అనుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కొందరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు మట్లాడుతున్నారని.. రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు.

**అదే వారికి చివరి రోజు..**


డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వివేకా హత్యను గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నారాసుర రక్త చరిత్ర అంటూ తనపై నెపం నెట్టారని.. వివేకా హత్య చుట్టూ నాటకాల రాయుడు నాటకాలు ఆడారంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సులో కాంగ్రెస్ తీరు ఆవేదన కలిగించిందన్నారు. కాంగ్రెస్ తీరు దేశానికి మంచిది కాదన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలని తెలిపారు. దేశానికి మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**తిరుపతి, (రాజధాని వార్తలు):** కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు శనివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు కేంద్రమంత్రికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపల రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో టీటీడీ ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన ఆయన దానిని అద్భుతంగా ఉందని అభివర్ణించారు. అధునాతన టెక్నాలజీని వినియోగించి టీటీడీ.. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసిందన్నారు కేంద్రమంత్రి. త్వరలోనే ఈ మోడల్‌పై పూర్తి అధ్యయనం చేసి సివిల్ ఏవియేషన్ రంగంలో కూడా ఇలాంటి అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో సివిల్ ఏవియేషన్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన తెలిపారు. 2014లో దేశంలో 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం అవి 165కి పెరిగాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. రాబోయే 20 సంవత్సరాల్లో ఏటా 10 శాతం వృద్ధి చెంది ఈ రంగం మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీటీడీ కల్పిస్తున్న అత్యుత్తమ సౌకర్యాలపై భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అలాగే, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం మహాపాపం : ప్రత్తిపాటి పుల్లారావు




**పల్నాడు జిల్లా, (రాజధాని వార్తలు):** చిలకలూరిపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సంప్రోక్షణ చర్యలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేశారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరునితో వైసీపీ రాజకీయ పరాచకాలు ఆడుతోందని మాజీ మంత్రి తీవ్రంగా విమర్శించారు. స్వామివారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం దుర్మార్గమని.. మహా పాపమని అన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయాలన్నదే వైసీపీ లక్ష్యమ న్నారు. మండలిలో తమకు బలం ఉందని భావించి కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారని రుజువైనా కావాలనే శాసనమండలిలో రచ్చ చేస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించడానికే హెరిటేజ్ సంస్థను రాజకీయాల్లోకి లాగారని తెలిపారు. రాజకీయాలకు తనను వాడుకుంటున్న వారిని శ్రీవారు కచ్చితంగా శిక్షిస్తారనేది చరిత్ర ఎరిగిన సత్యమని హెచ్చరించారు. హిందూ సమాజం, శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

## వైసీపీ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాల్సిందే : భానుప్రకాశ్ రెడ్డి



**న్యూఢిల్లీ :** శాసనమండలిలో వైసీపీ నేతలు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పట్ల చూపిన వ్యవహారాన్ని టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఇది దైవద్రోహం.. అపచారం' అని మండిపడ్డారు. శాసనమండలిలో వైసీపీ నేతలు చెప్పులు, బూట్లు వేసుకుని వేంకటేశ్వర స్వామి ఫోటోలు పట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జగన్‌మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందం చూడాలని, ఆయనను సంతృప్తి పరిచేందుకు నేతలు వ్యవహరించిన తీరు దురదృష్టకరమని మండిపడ్డారు. 'మీరు వేంకటేశ్వర స్వామి భక్తులా? యేసు భక్తులా?' సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్వామి భక్తులైతే ఈ విధంగా ప్రవర్తించరని ఆయన అన్నారు. వైసీపీ నేతలకు బుద్ధి లేదని భానుప్రకాశ్ రెడ్డి విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు టీటీడీని టార్గెట్ చేసి దాడులు చేశారని గుర్తు చేశారు. వైసీపీ నేతలు చెప్పులు వేసుకొని వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని తీసుకు వెళ్లిన సంఘటనపై న్యాయ నిపుణులతో మాట్లాడానని, స్వామివారి పట్ల అపచారం చేసిన వారికి లీగల్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. హిందువులను గౌరవించే వ్యక్తి అయితే జగన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే దీనికి డైరెక్షన్ జరిగిందని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ ధర్మాన్ని, దేవాలయాలను అవహేళన చేసే విధంగా వ్యవహరించారని ఆయన మండిపడ్డారు. శాసనమండలి పెద్దల సభను వైసీపీ నేతలు 'రాక్షస సభ'గా మార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ధర్మంపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. నిన్నటి సంఘటనపై జగన్‌మోహన్ రెడ్డి సహా అందరూ క్షమాపణ చెప్పాలని, అలిపిరికి వచ్చి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన ఏడుకొండలపై కొలువైన స్వామితో ఆటలాడుకోవడం మంచిది కాదని... గతంలో విమర్శించిన వారు మాడి మసైపోయారని హెచ్చరించారు. వేంకటేశ్వర స్వామి ఆగ్రహం వల్లే వైసీపీ 11 స్థానాలకు పరిమితమయ్యారని భానుప్రకాశ్ వ్యాఖ్యలు చేశారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని.. వారిలో మొదటి స్థానంలో భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నారని భాను ప్రకాశ్ ఎద్దేవా చేశారు. కరుణాకర్ రెడ్డి సిట్ విషయంలో మాట్లాడిన దానిలో వాస్తవం లేదని అన్నారు. వైవీ సుబ్బారెడ్డి నెయ్యి కొనుగోలులో మార్పులు చేసినప్పుడు భూమన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. వైసీపీ నేతలు హిందూ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాన్ తిరగే పరిస్థితి లేదన్నారు. ఎన్‌డీఏ కూటమిని అడ్డుకోలేకనే టీటీడీని అడ్డుపెట్టుకుని డ్రామాలు చేస్తున్నారని భాను ప్రకాశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

## దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దు.. జగన్ అండ్ కోపై శ్రీనివాసానంద సరస్వతి ధ్వజం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** శాసనమండలిలో కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని పట్టుకున్న సమయంలో.. వైసీపీ ఎమ్మెల్సీలు చెప్పులు, బూట్లు వేసుకొని చాలా అభ్యంతరకరంగా వ్యవహరించారని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు చేసిన నిరసనపైన తీవ్రంగా ఆవేదన చెందుతున్నామని అన్నారు. నాయకులుగా మీరే తప్పు చేస్తే సమాజానికి ఏం సందేశం ఇస్తారని ఫైర్ అయ్యారు.

**ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలి..**

దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని గతంలో చెప్పామని.. ఈ విషయంలో చాలాసార్లు హిందూ సంఘాలుగా ఖండించామని శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. ఎమ్మెల్సీలు వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని, ప్రాయశ్చిత్తంతో చెంపలు వేసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ నాయకులు కూడా ఇలా చేయడం చాలా బాధాకరమన్నారు. వైసీపీ హయాంలో ఆలయాల మీద దాడులు చేశారని ధ్వజమెత్తారు. హిందూ సమాజాన్ని చాలా బాధపెట్టారని.. అనేకసార్లు వెక్కిరిస్తూ కూడా నేతలు మాట్లాడారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**లడ్డూ ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు..**

తిరుమలలో లడ్డూ ప్రసాదాన్ని సైతం భ్రష్టు పట్టించారని శ్రీనివాసానంద సరస్వతి ధ్వజమెత్తారు. ఇప్పటికీ వైసీపీ నేతలు ఇలాంటి రాద్ధాంతాలు చేయడం తగదని అన్నారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. విజయవాడలో త్వరలోనే సాధువులతో సమావేశం నిర్వహిస్తామని.. ఈ సమావేశంలో ఆలయాల్లో జరిగిన అపచారాలు, దాడులపై చర్చిస్తామని వివరించారు. ఇలాంటి దుశ్చర్యలపై వైసీపీ నేతలకు హిందూ సమాజం బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

**హిందువులంటే విశ్వాసం లేదు..**

జగన్ మోహన్ రెడ్డికి హిందువులంటే విశ్వాసం లేదని శ్రీనివాసానంద సరస్వతి దుయ్యబట్టారు. వైసీపీ నేతలకు కూడా హిందూ మతం అంటే విశ్వాసం లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ చెప్పారని వైసీపీ నేతలు అలా చేయడం చాలా పెద్ద తప్పని మండిపడ్డారు. జగన్ రెడ్డికి హిందూమతం గురించి తెలియకపోతే వైసీపీ నేతలతో వేంకటేశ్వరస్వామికి, హిందూ సమాజానికి వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పి చెంపలు వేయించాలని శ్రీనివాసానంద సరస్వతి హితవు పలికారు.

# విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభమైన వార్షిక క్రీడా, సాంస్కృతిక ఉత్సవం విటోపియా 2026





**అమరావతి, (రాజధాని వార్తలు):** విఐటి–ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభమయిన వార్షిక క్రీడా మరియు సాంస్కృతిక ఉత్సవం విటోపియా 2026. ఈ కార్యక్రమంలో సాయంత్రం 5 గంటలకు వసుదైకం అనే వివిధ దేశాల మరియు మన దేశ లోని వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించే సాంప్రదాయ ర్యాలీతో ప్రారంభమయ్యింది.

విఐటి–ఏపి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ I/c డా॥ పి.అరుల్మోళివర్మన్ మాట్లాడుతూ విటోపియా 2026 వార్షిక క్రీడల మరియు సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియచేసారు. విద్యతో పాటు క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని, అవి విద్యార్థుల మానసికాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, విటో పియ వంటి క్రీడల మరియు సాంస్కృతిక ఉత్సవం ద్వారా విద్యా ర్థులు తమ క్రీడా, సాంస్కృతిక ప్రతిభను పెంపొందించుకోవ టానికి సాధ్యపడుతుందని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో విఐటి–ఏపి విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డా॥జగదీష్ చంద్ర ముదిగంటి, డా॥ ఎస్.గోపికృష్ణన్ (విటోపియా కన్వీనర్), డా॥ ఖాదీర్ పాషా (స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్), విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఆహ్వానితులు, అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్నస్వామితో పెట్టుకుంటే పుట్టగతులుండవు : కార్మిక శాఖమంత్రి సుభాష్ ఫైర్



**అమరావతి, (రాజధాని వార్తలు):** భక్తుల మనోభావాలను వైఎస్సార్ సీపీ నాయకులు దెబ్బతీస్తున్నారని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడు కోవాలని వైఎస్సార్సీపీ చూడడం మహా పాపమని ఆయన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడుకొండల వాడితో పెట్టు కుంటే పుట్టగతులుండవని సుభాష్ ధ్వజమెత్తారు. శ్రీవారి పేరుతో రాజకీయ లాభం పొందాలనుకునే వారిని దేవుడు క్షమించరు – శ్రీవారి ఫోటోలను పట్టుకుని కాళ్లకు బూట్లు, చెప్పులు వేసుకుని వైఎస్సార్సీపీ సభ్యులు దుర్మార్గానికి ఒడిగట్టారని మంత్రి తెలిపారు. శ్రీవారి భక్తుల మనోభావాలను వైఎస్సార్సీపీ నేతలు పదే పదే దెబ్బతీస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ నేతలు ప్రజలు నేరుగా ఎన్నుకున్న శాసనసభ సమావేశాలకు మాత్రం రారని, అదేవారు రద్దు చేయాలనుకున్న శాసన మండలికి మాత్రం హాజరవుతూ వాటి సమావేశాలను అడ్డుకుంటారని సుభాష్ విమర్శించారు. అటు దేవుడన్నా, ఇటు ఎన్నుకున్న ప్రజలన్నా వైఎస్సార్సీపీ నేతలకు లెక్కలేదని అన్నారు. హిందువుల మనో భావాలు, శ్రీవారి భక్తుల మనోభావాలపై జగన్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ముప్పేట దాడులు చేయడాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఖండించారు. జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్‌లో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి ఫొటోలను చెప్పులు, షూలు వేసుకుని నినాదాలు చేస్తూ రాజకీయం చేసే నీచానికి దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూమత విశ్వాసాల పట్ల, తిరుమల తిరుపతి దేవస్థానం సంప్రదాయాలు, సంస్కృతి పట్ల జగన్మోహన్ రెడ్డికి ముందు నుంచీ చిన్నచూపు ఉందని, పరమపవిత్రమైన దేవుడి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేశారని మంత్రి సుభాష్ ఆరోపించారు. స్వార్థ రాజకీయాల కోసం దేవుణ్ణి వాడుకుంటే ప్రజలు ఉపేక్షించరన్నారు. ఏడుకొం డల వాడితో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని చరిత్ర చెప్తోందని ఆయన తెలిపారు. శ్రీవారి పేరుతో రాజకీయ లాభం పొందా లనుకునే వారిని ఆ దేవుడు ఎప్పటికీ క్షమించరని అన్నారు.

# మలగా, స్పెయిన్లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎఫోర్ట్ వార్షిక సమావేశం



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మలాగా, స్పెయిన్లో జరగనున్న ఎఫోర్ట్ వార్షిక సమావేశంలో ప్రదర్శన కోసం 2 శాస్త్రీయ కథనాలు ఆమోదించబడ్డాయి. సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ & హెచ్ఓడి డాక్టర్ అబ్దుల్ డి.ఖాన్ సమకూర్చిన 2 శాస్త్రీయ పరిశోధన వ్యాసాలు ఈ సంవత్సర మేలో స్పెయిన్‌లోని మలగాలో జరగనున్న ప్రతిష్టాత్మక ఎఫోర్ట్ (యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషన్ల ఆర్థో పెడిక్ అసోసియేషన్ఇన్ ఆర్థోపెడిక్ & ట్రామాట్రలజీ) వార్షిక సమావేశంలో ప్రదర్శన కోసం అంగీ కరించబడ్డాయి. యూరోపియన్ వార్షిక సదస్సులో 2 పేపర్లను ప్రదర్శన కోసం ఆమోదించడం అపోలోనందు పనిచేస్తున్న డాక్టర్ అబ్దుల్ డి.ఖాన్‌కి అందిన అరుదైన గౌరవంగా భావిస్తున్నామని అపోలో ఆసుపత్రి సిఓఓ డా.కృష్ణప్రసాద్ తెలియచేశారు. ఈ మేరకు ఎఫోర్ట్ కాన్ఫరెన్స్ సైంటిఫిక్ కమిటీ ఒక లేఖను విడుదల చేసి, ఒక శాస్త్రీయ వ్యాసంలో హిప్ ఆస్టియో ఆర్థరైటిస్ కోసం బిఎంఏసి ఇంజెక్షన్ల 2 సంవత్సరాల ప్రయోగాత్మక ఫలితాలు ఉన్నాయి. ఈ ప్రక్రియను ఈ ప్రాంతములో మొదటిసారీగా డాక్టర్ అబ్దుల్ డి.ఖాన్ నిర్వహించారు. మరొక వ్యాసంలో మోకాలిలో క్షీణించిన మినిస్కల్ గాయాలకు పిఆర్పి ఇంజెక్షన్ల యొక్క 18 నెలల ప్రయోగాత్మక ఫలితాలకు సంబంధించినది. పైన పేర్కొన్న రెండు అధ్యయనాలలోని రోగులు మంచి ప్రయోగాత్మక ఫలితా లతో కోలుకున్నారు మరియు వీరందరూ అపోలో హాస్పటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చడమే నా లక్ష్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





**గన్నవరం, (రాజధాని వార్తలు):** గన్నవరం నియోజకవర్గ ముఖ చిత్రాన్ని మార్చడమే తన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్ల గడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. బుద్ధవరం గ్రామంలో నిర్వహిం చిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దశాబ్దకాలంగా గన్నవరం, బుద్ధవరం, కేసరపల్లి ప్రాంతాల్లో ప్రజలను వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపానని తెలిపారు. ప్రత్యేక వాహనంను కొనుగోలు చేసి, పేరుకుపోయిన చెత్తను గుంటూరు జిందాల్ ప్లాంట్‌కు తరలించడం ద్వారా ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యానికి అడ్డుకట్ట వేశామని వివరించారు. విజయవాడ రూరల్ మండల పరిధిలోని రామవర ప్పాడు వంటి పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం వల్ల పారి శుధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామ వరప్పాడు పంచాయతీలో దాదాపు రూ. 4.5 కోట్లు దోచుకున్నా రని, దీనిపై ఇప్పటికే అధికారులు నోటీసులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో రామవరప్పాడుతో పాటు మరో 8 గ్రామాలను విలీనం చేయాలని ముఖ్యమంత్రిని కోరానని, తెలిపారు. కృష్ణా యూనివర్సిటీకి నైనవరంలో స్థలం కేటాయింపు వేగవంతం చేయాలని అసెంబ్లీలో కోరినట్లు వెల్లడించారు. అలాగే సి డాక్ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానని, కేంద్ర ప్రభుత్వం రూ. 200 కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తే స్థానిక యువతకు ఐటీ ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పర్యాట కరంగ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, తన పదవీ కాలం ముగిసేలోపు నియోజకవర్గ దశ–దిశ మారుస్తానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్న వరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహా రావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, బుద్ధవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు బొప్పూడి ప్రవీణ్, బుద్ధవరం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాసరావు, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ నాయకులు కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, జొన్నలగడ్డ సుధాకర్, గొంది నరేంద్ర, బోడపాటి రవి, గొంది శివ, కారంపూడి సాంబశివరావు, మేడేపల్లి రమ, పాలడుగు నాని, కొమ్మురాజు సుధీర్, అన్నే హరికృష్ణ, షేక్ కరీ ముల్లా, కోసూరి వెంకటేష్, బేతాళ ఈశ్వర్, నక్క ఆదినారాయణ, తల్లిబోయిన అంకాలు, చోడవరపు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.


# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 20 వినతులు


## - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 20 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన ఛాంబర్‌లో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్ర మంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివి ఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించెందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 20 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా భీమిలి జోన్‌కు 01, మధురవాడ జోన్‌కు 02, ఈస్ట్ జోన్‌కు 02, సౌత్ జోన్‌కు 03, నార్త్ జోన్‌కు 06, పెందుర్తి జోన్‌కు 01, అగనం పూడి జోన్‌కు 01, గాజువాక జోన్‌కు 04 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమ యంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిం చాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# రాజధాని రైతుల నుంచి అర్జీలు స్వీకరించిన ఏపిసిఆర్‌డిఏ అధికారులు





**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని ఏపిసి ఆర్‌డిఏ ప్రధాన కార్యాలయం– గ్రౌండ్ ఫ్లోర్‌లో "గ్రీవెన్స్ డే" నిర్వహించారు. భూమిలేని పేదలకు అందజేసే పింఛన్లు, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్, వీధి పోట్లు తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంతవాసులు తమ అర్జీలను "గ్రీవెన్స్ డే"లో గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీకి అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని నోడల్ అధికారి అర్జీదారు లకు హామీ ఇచ్చారు. సిఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేలో అర్జీదారులు తెలియజేసిన పలు ఫిర్యాదులను వెం టనే పరిష్కరించారు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలోని ఏపిసి ఆర్‌డిఏ ప్రధాన కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహిస్తామని, రైతులు, స్థానికుల సౌకర్యార్థం సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయంలో ప్రతిరోజూ పనివేళలలో సిఆర్‌డిఏ సిబ్బంది అర్జీలు స్వీకరిస్తారని, రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని నోడల్ అధి కారి తెలిపారు. గ్రీవెన్స్ డేలో 34 ఫిర్యాదులు వచ్చాయన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఇవి: 1.అమరావతిలో భూమి వ్యవహారాలు = 19, 2. సామాజిక సంక్షేమం= 6, 3. ప్లానింగ్= 4, 4. డెవలప్మెంట్ ప్రమోషన్= 3, 5. ఎస్టేట్స్= 1, 6.సామాజిక సంక్షేమం (ఇంజినీరింగ్)= 1.గ్రీవెన్స్ డేలో ఏపిసిఆర్‌డిఏ ప్లానింగ్ విభాగ జోనల్ డిప్యూటీ డైరెక్టర్ కె.గోపినాథ్, ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ జుబిన్ రాయ్, సర్వే విభాగ డిప్యూటీ డైరెక్టర్ జి.పాండురంగారావు రామకృష్ణన్, సామాజిక సంక్షేమ విభాగ డిసిడిఓ బొర్రా శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, బి.సాయి శ్రీనివాసనాయక్, ఏ.జి.చిన్నికృష్ణ, కె.ఎస్.భాగ్యరేఖ, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా నూకాలమ్మ 'తొలి గరగల' ఉత్సవం

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** భక్తుల కొంగు బంగారం అయిన కాండ్రకోట నూకా లమ్మ అమ్మవారి తొలి గరగల మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం రాత్రి ఘనంగా ప్రారంభమ య్యాయి.

ఈ మహోత్సవాల్లో అత్యంత కీలకమైన 'తొలి గరగల' ఉత్సవం కనులపండువగా నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలి వచ్చిన భక్తు లతో కాండ్రకోట గ్రామం జనసంద్రంగా మారింది. ఆధ్యాత్మిక శోభతో పురవీధులు అమ్మవారి ప్రతిరూ పంగా భావించే గరగలను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి, మంగళవాయిద్యాలు, డప్పు వాయి ద్యాల నడుమ గ్రామంలో ఊరేగించారు. భక్తులు వారి ఇళ్ల ముందు వేచి ఉండి అమ్మవారి గరగలకు హారతులు ఇచ్చి, మొక్కులు తీర్చుకున్నారు. 'జయ జయ నూకాలమ్మ' అనే నామస్మ రణతో కాండ్రకోట పురవీధులన్నీ మారుమోగాయి.

**ఆలయం వద్ద భారీ ఏర్పాట్లు :**

నూకాలమ్మ అమ్మవారి తొలి గరగల ఉత్సవం కావడంతో తెల్ల వారుజాము నుండే భక్తులు అమ్మ వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆలయ కమిటీ నాయకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు, మంచి నీటి, ప్రసాదాల ఏర్పాట్లు చేశారు.

**ప్రత్యేక పోలీస్ బందోబస్తు :**

అమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. ఇంకా పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారిని దర్శించుకోవడం వల్ల గ్రామానికి పాడిపంటలు సమృ ద్ధిగా కలుగుతాయని, ఆపదలు తొలగుతాయని భక్తులకు ప్రగాఢ విశ్వాసం ఉంది. ఈ ఉత్సవంతో జాతర వాతావరణం గ్రామంలో మొదలైంది.

# అన్నా నేహా థామస్‌కు నటరాజ పురస్కారం

## - పల్లవించిన పదనిసలు.. పరవళ్లు తొక్కిన పదనర్తనలు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సీతం కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక వైభవం కన్నుల పండుగగా, వీనుల విందుగా సాగింది. పదనిసలు పల్లవించాయి. పదనర్తనలు పరవళ్లు తొక్కాయి. ప్రముఖ వీణ, గాత్ర విద్వాంసురాలు శైలజా కుమారి నేతృత్వంలో మహాత్మా జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. గాయత్రి నృత్య దర్శకత్వంలో వరలక్ష్మీ త్యాగరాజ సంగీత కళాశాల విద్యార్థులు తమ నాట్యంతో, హర్షిత నృత్య దర్శకత్వంలో గీతాంజలి పాఠశాల విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆద్యంతం అలరించారు. నంది అవార్డు పురస్కార గ్రహీత దాసరి తిరుపతినాయుడు, కాగుపాటి నారాయణమూర్తి, ఎం.వి.సుధాకర్ పట్నాయక్‌లు హృద్యమైన పద్యాలను ఆలపించారు. కార్యక్రమంలో ముందుగా సీతం కళాశాల డైరక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రాంగణంలో ప్రముఖ చిత్రకారుడు లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత పి రాజేశ్వరరావు పెన్సిల్ స్కెచ్‌లతో తీర్చిదిద్దిన మాయాబజార్ కళాఖండాల చిత్ర ప్రదర్శనను డాక్టర్ ఎం శశిభూషణరావు ప్రారంభించారు. ప్రధాన వక్తగా వ్యవహరించిన నాలుగు ఎస్తుల రాజు తెలుగు భాష గొప్పతనాన్ని, మాతృభాష మాధుర్యాన్ని, పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను వివరించారు. రేపటి తరం భవిష్యత్తుకు మంచి పుస్తకాలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలలో నృత్య ప్రదర్శనలు గావిస్తూ విజయనగరం ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్న అన్నా నేహా అన్నాథామస్‌కు ప్రముఖ సంగీత విద్వాంసురాలు లక్ష్మీరామదాసు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ శశిభూషణరావు, సమాఖ్య అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణతో కలసి ఘంటసాల సంగీత సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ నటరాజ పురస్కారాన్ని ప్రదానం చేసారు. అన్నా నేహా థామస్ నృత్య ప్రదర్శనకు ప్రేక్షకులందరూ పరవశులయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ముళ్ళపూడి సుభద్ర దేవి, మహిళా విభాగం అధ్యక్షురాలు పిన్నింటి కళావతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామమూర్తి, విజయనగరంలో కంప్యూటర్ విద్యకు పితామహుడుగా గుర్తింపు పొందిన డిమ్స్ కంప్యూటర్స్ రాజు, ప్రముఖ వ్యాపారవేత్త డి వి సత్యనారాయణ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఉత్తరాంధ్ర అధ్యక్షురాలు పలుకూరి ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగ అధిపతి డాక్టర్ వరూధిని సమన్వయ కర్తగా వ్యవహరించారు.

# అన్ని వర్గాలకు సముచిత స్థానకల్పనే సోషల్ జస్టిస్ ముఖ్య ఉద్దేశ్యం

## - మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సమాజంలో గల సకల వర్గాలకు సముచిత స్థానం కల్పించాలన్నదే సోషల్ జస్టిస్ యొక్క ముఖ్య ఉద్దేశం అని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బోడసింగిపేట ఫంక్షన్ హాల్‌లో సోషల్ జస్టిస్ (సామాజిక న్యాయం) దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఏ విజయ రాజ్ కుమార్ మాట్లాడుతూ, కులము మతము, లింగ, వర్ణ బేధాలు లేకుండా సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన హక్కులు, అవకాశాలు, వనరులు కల్పించబడ్డాయి అన్నారు. న్యాయబద్ధమైన సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

# కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ


## - రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా మెలగాలి - విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు : జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**కొమరాడ, (రాజధాని వార్తలు):** ప్రభుత్వ వైద్యం పేదలకు వరమని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందడమే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా మెలగాలని, సత్వరమే చికిత్స అందించాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శుక్రవారం కొమరాడ మండలం కూనేరు రామభద్రపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి సిబ్బంది బయోమెట్రిక్ హాజరును, విధులకు హాజరైన తీరును జె.సి. స్వయంగా పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఫార్మసీని సందర్శించి అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. గడువు ముగిసిన మందులు ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం మరియు వ్యాక్సినేషన్ ప్రక్రియ గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ప్రాంగణం, వార్డులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలోని మందుల నిల్వలు మరియు వ్యాక్సిన్ల భద్రతను స్వయంగా పరిశీలించారు. రోగులకు అవసరమైన అత్యవసర మందులు, యాంటీబయోటిక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. మందుల కొరత లేకుండా చూడాలని, స్టాక్ అయిపోకముందే ఇండెంట్ పంపాలని ఆదేశించారు. వ్యాక్సిన్లు, ఇంజెక్షన్లు నిల్వ చేసే ఫ్రిడ్జిను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్దేశించిన ఉష్ణోగ్రత నిర్వహించ బడుతుందో లేదో తనిఖీ చేశారు. వ్యాక్సిన్ల సామర్థ్యం దెబ్బతినకుండా కోల్డ్ చైన్ వ్యవస్థను పటిష్టంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో స్థానిక వైద్యాధికారులు, ఫార్మసిస్టు, ఆరోగ్య కార్యకర్తలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నవశక్తి దేవతల ఆలయముల సముదాయము పునః ప్రారంభ వైభవంలో సిరమ్మ





**భీమిలి, (రాజధాని వార్తలు):** భీమిలిలో శ్రీశ్రీశ్రీ నవశక్తి దేవతల ఆలయముల సముదాయం పునః ప్రారంభ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. 4వ వార్డ్ కార్పొరేటర్ దవులపల్లి కొండబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు సిరమ్మకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఖాదర్ బాబా దర్బార్‌లో రంజాన్ దో దిన్ ఇఫ్తార్ విందు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం బాబామెట్ట హజరత్ ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ లో ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) ఆధ్వర్యంలో దో దిన్ ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కఠోరమైన ఉపవాస దీక్షలను ఆచరించడం రంజాన్‌లో గల ఆధ్యాత్మిక విశిష్టత. సూర్యాస్తమయం తర్వాత ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను విరమిస్తారు.

ప్రతీ ఏటా ఖాదర్ బాబా దర్గార్ షరీఫ్‌లో జరిగే ఈ ఇఫ్తార్ విందులో అధిక సంఖ్యలో ఉపవాసకులు పాల్గొని ఇఫ్తార్ ను స్వీకరిస్తూ ఉంటారు. రెండో రోజు ఇఫ్తార్ విందును ఖలీల్ బాబు తనయుడు ముహమ్మద్ అహ్మద్ బాబు తన చేతుల మీదుగా అందించారు.

# నాణ్యమైన సేవలు అందించకుంటే చర్యలు తప్పవు

## - వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయం - ఆకస్మిక తనిఖీల్లో జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరిక






**కొమరాడ, (రాజధాని వార్తలు):** వినియోగదారులకు సరైన తూకాలు మరియు నాణ్యమైన సేవలు అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. కొమరాడ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా గ్యాస్ ఏజెన్సీలు మరియు పెట్రోల్ బంకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని నిత్యావసర వస్తువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా సహించేది లేదన్నారు. నిరంతరం నిఘా ఉంచాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మొదటగా కొమరాడలోని లోకేష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని జె.సి సందర్శించారు. ఈ సందర్భంగా గోడౌన్‌లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, సిలిండర్ల నిల్వలను తనిఖీ చేశారు. వినియోగదారులకు పంపిణీ చేసే ప్రతి సిలిండర్‌ను తప్పనిసరిగా తూకం వేసి డెలివరీ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. నిర్ణీత ధర కంటే ఎక్కువ వసూలు చేసినా, తూకంలో తేడాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రాజలక్ష్మి ఫిలింగ్ స్టేషన్‌తో పాటు మరికొన్ని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జె.సి స్వయంగా పెట్రోల్, డీజిల్ నాణ్యతను మరియు తూకాలను పరీక్షించారు. ఇంధనంలో కల్తీ జరగకుండా ఎప్పటికప్పుడు డెన్సిటీ పరీక్షలు నిర్వహించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. బంకుల్లో వినియోగదారులకు అవసరమైన తాగునీరు, గాలి మరియు మరుగుదొడ్ల సౌకర్యం ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పౌరసరఫరాల శాఖ, తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొలంబడి కార్యక్రమంతో రైతుకు అధిక ఆదాయం : ఏ.డి.ఏ నిర్మల జ్యోతి

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పొలంబడి కార్యక్రమం ద్వారా తాను పండించిన పంటకు రైతు ఆదాయం పొందగలడని, ఆ విధంగా ఆదాయం పొందడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్థానిక వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నిర్మల జ్యోతి అన్నారు. గజపతినగరం మండలంలోని కొత్త బగ్గాశీ గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ నిర్మల జ్యోతి మాట్లాడుతూ రైతులకు అనేక సూచనలు, సలహాలు అందించారు. రైతులు వ్యవసాయ శాఖ వారు నిర్దేశించిన విధంగా పురుగుమందులు, ఎరువులు వాడడం ద్వారా అనవసర ఖర్చులు తగ్గించుకోవచ్చని ఆమె అన్నారు. అలాగే రైతులు పండించిన పంటను ఉత్పత్తి దారుల సంఘాలు (ఎఫ్.పి.ఓ) ద్వారా మాపింగ్ చేయించి, పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర కన్నా అధిక ధరకు అమ్మేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరి పంట కోతకు ముందుగా నమూనాలు సేకరించి బెంగళూరుకు పంపడం జరుగుతుందన్నారు. పరీక్షలు అనంతరం రైతు నమూనాలు నిర్దేశించిన ఎరువులు, పురుగు మందులు




మోతాదుకు లోబడి ఉంటే ఐఎస్ఐ స్టాండర్డ్స్ ప్రకారం అ రైతు పేరు, సర్వే నెంబర్ ప్రకారం నాణ్యత సర్టిఫికెట్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్ ఆధారంగా సంబంధిత ఎఫ్పిఓ ద్వారా రైతు తన పంటను, మద్దతు ధర కన్నా ఎక్కువకు అమ్ముకోవచ్చు అన్నారు. ఇలా రైతు ఆరోగ్య వంతమైన పంట పండించి, అధిక ఆదాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ సహాయకులు దేముడు, ప్రసాద్, రైతులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఐఆర్‌డీఎస్ ఒక జాతీయ అవసరం!

భారతదేశ అభివృద్ధి ప్రణాళికలు ఎంత విశాలంగా, సమగ్రంగా రూపొందించినా అవి క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. కేంద్రం, రాష్ట్రాలు వేల కోట్ల రూపాయలతో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాలు కాగితాలపై అద్భుతంగా కనిపిస్తున్నా గ్రామాల్లో వాస్తవ పరిస్థితుల్లో ఆశించిన మార్పును తీసుకురాలేక పోతున్నాయి. ప్రభుత్వ పథకాలు గ్రామాలకు చేరుతున్నాయి గానీ, వాటి అమలు, పర్యవేక్షణ, మూల్యాంకనం, ప్రజలకు కలిగే ప్రత్యక్ష ప్రయోజనం విషయంలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. దీనికి మూలకారణం గ్రామీ ణాభివృద్ధికి అంకితమైన ప్రత్యేక పరిపాలనా సేవ లేకపోవడమే. దేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా ఐఏఎస్ అధికారులకు లేదా ఇతర కేంద్ర, రాష్ట్ర సేవల అధికారులకు అదనపు బాధ్యతలుగా అప్పగిస్తున్నారు. ఒక అధికారికి రెవెన్యూ, అభివృద్ధి, ఎన్నికలు, శాంతిభద్రతలు వంటి అనేక బాధ్య తలుండగా, గ్రామీణాభివృద్ధి మరో అదనపు అంశంగా మారుతోంది. ఫలితంగా ఇది తాత్కాలిక పరిపాలనా బాధ్యతగా మిగులుతోంది. గ్రామీణాభి వృద్ధి అనేది అత్యంత సున్నిత, విస్తృతమైన ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడిన రంగం. దీనికి ప్రత్యేక శిక్షణ, దీర్ఘకాలిక దృష్టి, క్షేత్రస్థాయి అనుభవం, స్థానిక అవసరాలపై లోతైన అవగాహన కలిగిన అధికారుల సేవలు అత్యవసరం. 1993లో అమలులోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ భారతదేశ ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయి. దీంతో పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక స్వయంపాలనా సంస్థలుగా గుర్తించి, గ్రామీణ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ హోదా కల్పించారు. ఈ సవరణలో భాగంగా 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలు గ్రామ పంచా యతీలకు బదలాయించి విధులు, నిధులు, సిబ్బంది వికేంద్రీకరణను అమలు చేయాల్సి ఉంది. అయితే ఈ సవరణ అమలై మూడు దశాబ్దాలు గడిచినా అనుకున్న లక్ష్యం సిద్ధించలేదు. చాలా రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ సంస్థలు పేరుకే స్వయంపాలనా సంస్థలుగా మిగిలిపోయాయి. విధులు అప్పగించకపోవడం, నిధులపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ కొనసాగడం, సిబ్బంది ఇతర శాఖలకు లోబడి ఉండడం వంటి కారణాల వల్ల పంచాయతీలు స్వతంత్రంగా పనిచేయలేకపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారతీయ గ్రామీణ అభివృద్ధి సర్వీస్ (ఐఆర్‌డీఎస్) ఏర్పాటు చేయడం ద్వారా 73వ రాజ్యాంగ సవరణ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఈ అధికా రులు ప్రత్యేకంగా గ్రామీణాభివృద్ధి కోసం శిక్షణ పొందిన వారుగా, పంచాయతీ, మండల, జిల్లా స్థాయిల్లో పనిచేస్తూ విధులు, నిధులు, సిబ్బంది వికేంద్రీకరణను సమర్థవంతంగా అమలు చేయగలరు. స్థానిక ప్రజల అవసరాలు, సమస్యలు, వనరులు గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం ఐఆర్‌డీఎస్ ద్వారా సాధ్యమవుతుంది.

గ్రామీణాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ఉపాధి, కార్యక్రమాల సమన్వయం, మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, మూల్యాంకనం వంటి వాటిని ఐఆర్‌డీఎస్ ద్వారా బాధ్యతాయుతంగా అమలుచేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం విభిన్న శాఖల మధ్య చీలిపోయిన బాధ్యతలు ఐఆర్‌డీఎస్ ద్వారా ఒకే వ్యవస్థలోకి రావడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు స్పష్టత లభిస్తుంది. వికసిత భారత్ వంటి జాతీయ లక్ష్యాలు, వీబీజీరామ్‌జీ వంటి గ్రామీణ ఉపాధి, ఆర్థిక స్వావలంబన పథకాలు విజయవంతం కావా లన్నా కూడా ఈ ఐఆర్‌డీఎస్ వ్యవస్థ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న నిరుద్యోగం, నగరాల వైపు యువత వలసలు, వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాల ఆదాయ అస్థిరత, పథకాల అమలులో లోపాలు- ఒక విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక పరిపాలనా సేవ లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఆర్థికంగా, పాలనాపరంగా బలపడాలంటే ఐఆర్‌డీఎస్ అత్యవ సరం. అందువల్ల కేంద్ర ప్రభుత్వం దీనిని ఏర్పాటు చేసి 73వ రాజ్యాంగ సవరణలో ఊహించిన విధంగా పంచాయతీరాజ్‌కు ప్రాణం పోయాల్సి ఉంటుంది.

# సంకల్ప కళా గ్రామంలో ఫ్లీట్ రివ్యూ





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రతినిధులతో సహజ రంగుల అద్దకం మీద కార్యశాల భారతీయ నౌక దళం విశాఖపట్నం నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్రివ్యూలో భాగంగా గురువారం సంకల్ప కళ గ్రామంలో సహజరంగుల అద్దకం మీద కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 దేశాలకు సంబంధించిన సుమారు వందమంది పాల్గొన్నారు. నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ ఈస్టర్న్ రీజియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంకల్ప కళా గ్రామంలో తయారవుతున్న వివిధ చేతి వృత్తులను పరిశీలించారు. సహజ రంగులతో తయారయ్యి చేనేతలు లక్క బొమ్మలు ఎద్దు గానుగ నెలను పరిశీలించారు. అలాగే సంకల్పకళా గ్రామంలో సహ జంగా పురాతన పద్ధతిలో తయారు చేస్తున్న పప్పు ధాన్యాలను విసరడం, దంచడం వంటి పనులను వారు కూడా చేసి ఆనందించారు. అనంతరం ఈ ప్రతినిధుల బృందం సహజ రంగులతో టై అండ్ డై వర్క్ షాప్‌లో పాల్గొని వివిధ రకాల ఆకృతుల్లో దుస్తులను కట్టి రంగులు అద్దారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కోలాటం జానపద నృత్యంలో పాల్గొని సంతో షంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిధిగా భారత నావికాదళ అడ్మిరల్ సతీమణి త్రిపాటి తూర్పు నావికాదళ ప్రధాన అధికారి సతీమణి బల్ల తదితర ఉన్నతాధికారుల సతీమణులు పాల్గొన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చిన సుమారు 60 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం తరపున జమీల్యా ఆకుల కార్యక్రమాలను సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో దాట్ల వర్మ, జర్నలిస్ట్ నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తులసి నేచురల్స్ అధినేత తూర్పాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి సిఐ సతీష్ బందోబస్తు ఏర్పాటు చేశారు జీవీఎంసీ జోనల్ కమిషనర్ శంకర్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, పార్వతి దంపతులు, సిబ్బంది వచ్చిన వారికి సహకారం అందించారు.

# బాపూజీ నగర్‌లో అభివృద్ధి పనులపై గంకల కవిత అప్పారావు యాదవ్ పర్యటన





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 48వ వార్డు ప్రజలకు ఇచ్చిన మాట మేరకు వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని 48వ వార్డు కార్పొరేటర్, జీవీ ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవితా అప్పారావు యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు వార్డులో గల బాపూజీ నగర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులతో పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాపూజ నగర్‌లో నిర్మాణం జరుగుతున్న మెయిన్ రోడ్డు పనులను నేరుగా పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. నాణ్యత విషయంలో రాజీ లేకుండా, వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం బాపూజీ నగర్‌లో నిర్మాణం చేపడుతున్న మినీ ఫంక్షన్ హాల్ వద్ద ట్రాన్స్ఫార్మర్ అడ్డంకిగా ఉందని తెలుసుకొని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ట్రాన్స్ఫార్మర్‌ను వేరే చోటికి మార్చి అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా పనులను కొనసాగించాలని సూచించారు. అనంతరం వార్డులో చీకటి ప్రదేశాలను లేకుండా చేసేందుకు 16.5 లక్షలతో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలను వీధి దీపాలను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డు ప్రజలకు ఇచ్చిన మాట మేరకు వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు.బాపూజీ నగర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులతో పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాపూజ నగర్‌లో నిర్మాణం జరుగుతున్న మెయిన్ రోడ్డు పనులను నేరుగా పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. నాణ్యత విషయంలో రాజీ లేకుండా,వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

అనంతరం బాపూజీ నగర్‌లో నిర్మాణం చేపడు తున్న మినీ ఫంక్షన్ హాల్ వద్ద ట్రాన్స్ఫార్మర్ అడ్డంకిగా ఉందని తెలుసుకొని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ట్రాన్స్ఫా ర్మర్‌ను వేరే చోటికి మార్చి అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా పనులను కొనసాగించాలని సూచించారు. అనంతరం వార్డులో చీకటి ప్రదేశాలను లేకుండా చేసేందుకు 16.5 లక్షలతో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలను వీధి దీపాలను పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ మెయిన్ రోడ్డు, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తయినట్లయితే బాపూజీ నగర్ ప్రజల సమస్యలు తీరుతాయని గంకల పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల పేర్కొన్నారు. బాపూజీ నగర్ సమస్యలపై పర్యటించి, జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి అభివృద్ధి పనులు చేపడుతున్న గంకల కవితా అప్పారావు యాదవ్‌కు బాపూజీ నగర్ ప్రజల అభినందనలు తెలిపారు.

# కోట నరవ హైస్కూల్లో "ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్" కార్యక్రమం

## - జీవీఎంసీ అదనపు కమీషనర్ పి.నల్లనయ్య

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** పరిశుభ్రతపై విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలు కల్పించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పెందుర్తి జోన్ 88వ వార్డు పరిధిలోని కోటనరవ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్ కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రజారోగ్య సిబ్బందిచే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యత, వ్యర్థాలను తడి పొడి చెత్తగా వేరుచేసి డస్ట్ బిన్‌లో వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ఆవరణలో వ్యర్థాలు వేయకుండా పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా తమ నివాసాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో పరిశుభ్రతపై బాధ్యతా భావం పెంపొందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. అనంతరం పరిశుభ్రమైన విశాఖ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారన్నారు. తదుపరి క్లీన్ వైజాగ్ అంశంపై చిత్రలేఖన పోటీల నిర్వహించగా




విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిశుభ్రతపై తమ ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థులు చిత్రాలను గీసి ప్రదర్శించారన్నారు. అలాగే క్లీన్ వైజాగ్ సందేశం తో ఏర్పాటు చేసిన సైన్ బోర్డుపై చేతి ముద్రలు వేసి పరిశుభ్రత వైజాగ్ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కోట నరవ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత గర్జనను విజయవంతం చేయండి: రాష్ట్ర నాయకులు ముప్పన పిలుపు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ఈనెల 22వ తేదీన మంగళగిరిలో జరగనున్న చేనేత గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేనేత సొసైటీల రాష్ట్ర నాయకులు ముప్పన వీర్రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికులకు అందాల్సిన సుమారు రూ. 203 కోట్ల బకాయిలపై, ఇతర ప్రధాన ఐదు అంశాలపై మంగళగిరిలో ఈనెల 22న ఈ చేనేత గర్జన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1883 వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేతృత్వంలో చేనేత సొసైటీలకు చేయూతనిస్తూ జనతా వస్త్ర పథకం తీసుకు వచ్చారన్నారు. దానితో చేనేత కార్మికులకు చేతినిండా పని దొరికేదని, ఆ క్రమంలో చేనేత కుటుంబాలు నిలదొక్కుకోగలిగాయన్నారు. తదుపరి 2004లో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేనేత కార్మికులకు పావలా వడ్డీపై రుణాలు, చేనేత కార్మికులకు రుణమాఫీ ద్వారా కోట్లాది రూపాయల భారాన్ని తగ్గించడం జరిగిందన్నారు. తదుపరి 2014 నుంచి ఇప్పటివరకు వివిధ పథకాల రూపంలో చేనేత కార్మికులకు రూ. 203 కోట్ల మీద ప్రభుత్వాలు బకాయి పడ్డాయి అన్నారు. దీనిపై రాష్ట్రంలో ఎందరు నాయకులను కలిసిన ఫలితం ఉండడం లేదన్నారు. 2024లో నేతన్న భరోసా 11 ద్వారా 25 వేలు అందిస్తామని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ చేసినప్పటికీ ఇప్పటివరకు దానిని అమలు చేయలేదన్నారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయలేదన్నారు. మహిళల ప్రయాణం పథకం వలన నష్టపోతున్నామని ఆటో కార్మికులు వారి మరణ వినిపించగా వారికి ప్రభుత్వం సహాయాన్ని అందించింది అన్నారు. ఇంకా రాష్ట్రాల పలు వర్గాల సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం తమ ఇబ్బందులను మాత్రం పట్టించుకో వడం లేదన్నారు. అలాగే ప్రస్తుత ఆప్కోను నిర్వీర్యం చేస్తున్న ఆప్కో ఎండిని మార్పు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా ఐదు డిమాండ్లపై ఈ చేనేత గర్జన కార్యక్రమం చేపడుతుండగా మంగళగిరిలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి 22వ తేదీ ఉదయం 9 గంటలకు భారీ ప్రదర్శన నిర్వహించి నేతన్న సర్కిల్ వద్ద భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం, దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు ముప్పన వీర్రాజు కోరారు.

# కఠినతరంగా బాల్య వివాహ నిషేధ చట్టం అమలు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** బాల్య వివాహ నిషేధ చట్టం ప్రస్తుతం కఠినంతరం అయినందున దీనిపట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు ఐసిడియస్ ప్రాజెక్ట్ సిడిపివో జి ఉష ఆధ్వర్యంలో అమ్మాణమ్మ అపార్ట్మెంట్ వద్ద "బాల్య వివాహ ముక్త్ భారత్" పై ప్రజలకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి కె చంద్రశేఖర్ రెడ్డి, సిడిపివో జి ఉష, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ కృష్ణ భగవాన్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, ఐసీడి యస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి కుమారి, సిబ్బంది లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల వివాహం చట్ట విరుద్ధమని, బాల్య వివాహ నిషేధ చట్టం – 2006 ప్రకారం శిక్షార్హమైన నేరమని ప్రజలకు వివరించారు. అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేయరాదన్నారు. ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే రెండు సంవత్సరాలు జైలుశిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారన్నారు. అలాగే వారిపై పోక్సో చట్టం ప్రకారం కూడా చర్యలు తీసుకుంటారని తెలిపారు. బాలికలకు విద్య ఎంతో కీలకమని, చదువు పూర్తి చేయడం ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని వివరించారు. తల్లిదండ్రులు, సంరక్షకులు బాల్య వివాహాల దుష్పరిణామాలను తెలుసుకుని బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బాలికలు, బాలురు ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం తల్లిదండ్రులకు ఉందన్నారు. బాల్య వివాహాలపై సమాచారం అందిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీస్ 112 కి ఫోన్ చేసి తెలియజేయాలని, ఫిర్యాదులు ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, కమ్యూనిటీ ప్రజలు, పాల్గొన్నారు.

# శ్రీ విష్ణు 'విన్యాసం'.. సోలో ఛాన్స్ యూజ్ చేసుకుంటుందా?





వరుస హిట్స్‌తో మంచి జోష్ లో ఉన్న టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు మరో మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం విష్ణు విన్యాసం విడుదల తేదీని మేకర్స్ ముందుకు జరిపారు. ఫిబ్రవరి 28న రిలీజ్ చేయాలని ప్లాన్ చేసిన ఆ సినిమాను ఇప్పుడు ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. నిజానికి శ్రీ విష్ణు సినిమాలు అంటే నేచురల్ యాక్టింగ్, కామెడీ టైమింగ్, ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ కచ్చితంగా ఉంటాయన్నది ప్రేక్షకుల అభిప్రాయం. అదే స్టైల్‌లో విష్ణు విన్యాసం కూడా కంప్లీట్ ఫన్నీ ప్యాకేజ్‌గా ఉండబోతుందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. మూఢనమ్మకాలు, జ్యోతిష్యం, శకునాలు వంటి విషయాలను ఎక్కువగా నమ్మే వ్యక్తిగా సినిమాలో శ్రీ విష్ణు కనిపించనున్నారు. ఆ నమ్మకాల వల్ల ఆయన జీవితంలో జరిగే సంఘటనల చుట్టూ కథ నడుస్తుందని తెలుస్తోంది. కామెడీతో పాటు ఎమోషన్స్ కూడా సినిమాలో ఉండనున్నాయని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్ కు సోషల్ మీడియాలో సూపర్ రెస్పాన్స్ వచ్చింది. శ్రీ విష్ణు డైలాగులు, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక పాటలు కూడా యూత్ ను అలరిస్తున్నాయి. దీంతో సినిమాపై బజ్ మరింత పెరిగింది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యూత్‌ను ఆకర్షించేలా చిత్రాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. మరోవైపు.. అదే వారంలో శ్రీ విష్ణు నటించిన మరో సినిమా మృత్యుంజయ విడుదల కావాల్సి ఉంది. అయితే ఆ చిత్రం వాయిదా పడటంతో విష్ణు విన్యాసం మూవీకి సోలో రిలీజ్ అవకాశం దక్కింది. ఆ ఛాన్స్ ను వినియోగించుకుని ముందుగానే విడుదల చేస్తే బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ వస్తాయని నిర్మాతలు భావించి రిలీజ్ డేట్‌ను మార్చినట్లు ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. ఇక సినిమా విషయానికొస్తే.. హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండనుందని సమాచారం. శ్రీ విష్ణుతో ఆమె జోడీ సిల్వర్ స్క్రీన్‌పై కొత్త ఫీల్ ఇస్తుందని ప్రచారం జరుగుతోంది. సినిమాను యదునాథ్ మారుతి రావు దర్శకత్వం వహించగా, నిర్మాతగా సుమంత్ నాయుడు జి వ్యవహరిస్తున్నారు. ప్రొడక్షన్ వాల్యూస్, స్టోరీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని వినికిడి. ఏదేమైనా వరుస హిట్లతో దూసుకుపోతున్న శ్రీ విష్ణు నుంచి వస్తున్న విష్ణు విన్యాసం సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. విడుదల తేదీ ప్రీ పోన్ అవ్వడంతో అభిమానులు మరింత ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదల కానున్న విష్ణు విన్యాసం ప్రేక్షకులను ఎంతగా అలరిస్తుందో.. ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో.. సోలో రిలీజ్ ఛాన్స్‌ను ఎంతవరకు యూజ్ చేసుకుంటుందో వేచి చూడాలి.

# బిగ్ బ్లాస్ట్.. ఒకే ఫ్రేమ్‌లో కమల్ హాసన్ రజనీకాంత్!




ఇండియన్ సినిమా హిస్టరీలో ఒక బిగ్ సర్ప్రైజ్ వచ్చేసింది. దశాబ్దాలుగా అభిమానులు కంటున్న ఒక అద్భుతమైన కల ఇప్పుడు నిజం కాబోతోంది. సౌత్ ఇండియన్ ఇండస్ట్రీకి చెందిన ఇద్దరు లెజెండరీ సూపర్ స్టార్లు ఒకే సినిమాలో కనిపిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవడమే కష్టం. ఇప్పుడు అదే మేజిక్ జరగబోతోంది. దానికి సంబంధించిన ఒక అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. దాదాపు 47 ఏళ్ల తర్వాత లోకనాయకన్ కమల్ హాసన్, సూపర్ స్టార్ రజనీకాంత్ మళ్ళీ కలిసి నటిస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ మెగా ప్రాజెక్టుకు ప్రస్తుతం చఖఎఇ=ఖ అని వర్కింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. రెడ్ జైంట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియో చూస్తుంటేనే పూనకాలు వచ్చేస్తున్నాయి. ఒక గ్యారేజ్ బ్యాక్‌డ్రాప్‌లో కమల్ హాసన్, రజనీకాంత్ నడుచుకుంటూ వస్తుంటే వచ్చే ఎలివేషన్ సీన్స్ అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా రజనీకాంత్ తనదైన స్టైల్లో సన్ గ్లాసెస్ పెట్టుకోవడం, కమల్ హాసన్ చాలా సీరియస్‌గా చూస్తూ నడవడం చూస్తుంటేనే ఈ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతోందో అర్థమవుతోంది. ఇద్దరూ బ్లాక్ అండ్ బ్రౌన్ కలర్ సూట్లలో చాలా స్టైలిష్‌గా మెరిసిపోయారు. వీడియోలో నెల్సన్ కూడా ఒక వెరైటీ ఎలిమెంట్‌తో సర్ప్రైజ్ ఇచ్చారు. ఒక కారులో వెళ్తున్న కమల్, రజనీలు అనిరుద్ నెల్సన్‌ని చూస్తూ "ఎవరు హీరో?" అని అడగడం ఆకట్టుకుంది. దీనికి రజనీకాంత్ తనదైన మార్క్ నవ్వుతో రియాక్ట్ అవ్వడం అభిమానులకు ఫుల్ కిక్ ఇచ్చింది. ఈ సినిమాకు అనిరుధ్ మ్యూజిక్ అందిస్తుండటం మరో మేజర్ హైలైట్. ఇప్పటికే తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో అనిరుధ్ ఈ అనౌన్స్‌మెంట్ వీడియోను మరో లెవల్‌కి తీసుకెళ్లారు. ఈ కాంబినేషన్ సెట్ చేయడం అంటే మామూలు విషయం కాదు. నెల్సన్ ఈ స్క్రిప్ట్‌ని చాలా పక్కాగా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు లెజెండ్స్ మధ్య ఫ్యాన్ వార్స్‌కి తావు లేకుండా ఇద్దరికీ సమానమైన ప్రాధాన్యత ఉండేలా కథను రూపొందించారట. లేటెస్ట్ టెక్నాలజీతో, హాలీవుడ్ మేకింగ్ స్టైల్‌తో ఈ సినిమా ఉండబోతోందని వీడియో చూస్తే అర్థమవుతోంది. నేటి తరం ఆడియన్స్‌కి కూడా నచ్చేలా ఈ ప్రాజెక్టును ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉంది. చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఈ ఇద్దరు దిగ్గజాలు ఒకే స్క్రీన్‌పై కనిపిస్తుండటంతో సినిమా అంచనాలు హై రేంజ్‌లో ఉంటాయి. షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ సినిమా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఒకేసారి ఇద్దరు సూపర్ స్టార్లను చూడాలనుకునే ఫ్యాన్స్‌కి ఇది కచ్చితంగా ఐ ఫీస్ట్ అని చెప్పాలి.

# హాలీవుడ్‌కి వెళ్లడంపై ప్రియాంక కామెంట్స్.. పరిస్థితులు అనుకూలించలేదా?



బాలీవుడ్ డెస్సీ గర్ల్ ప్రియాంకా చోప్రా ఇప్పుడు గ్లోబల్ ఐకాన్. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ఆమె సడన్‌గా హాలీవుడ్ బాట పట్టడం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆ నిర్ణయం వెనుక ఉన్న చేదు నిజాలను ఆమె బయటపెట్టారు. బాలీవుడ్లో ఎదురైన పరిస్థితులు తనను ఎలా అమెరికా వైపు నెట్టాయో ప్రియాంక వివరించిన తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. బాలీవుడ్ వదిలేయాలని అనుకోలేదు కానీ: ప్రియాంక చోప్రా అంటే ఒకప్పుడు బాలీవుడ్ బాక్సాఫీస్ క్వీన్. కానీ, హాలీవుడ్ ప్రయాణం గురించి ఆమె మాట్లాడుతూ.. తాను కావాలని హిందీ సినిమాలను వదిలి వెళ్లలేదని స్పష్టం చేశారు. "నేను ఎప్పుడూ బాలీవుడ్‌ను వీడాలని అనుకోలేదు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల అక్కడ నాకు అవకాశాలు పరిమితం అయిపోయాయి. ఒక రకంగా చెప్పాలంటే నన్ను ఒక మూలకు నెట్టేశారు. ఒక కళాకారిణిగా నా ప్రతిభను నిరూపించుకోవడానికి కొత్త దారులు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే నా పరిధిని విస్తరించుకోవాలని అమెరికాలో అడుగుపెట్టాను" అని ప్రియాంక ఆనాటి పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. ఇండియాలో స్టార్ హీరోయిన్‌గా ఉన్నప్పటికీ, హాలీవుడ్‌లో ప్రియాంక ప్రయాణం సున్నా నుంచి మొదలైంది. అక్కడ అడుగుపెట్టి దాదాపు 12 ఏళ్లు అవుతోందని, ఈ స్థాయికి రావడానికి ఎంతో కష్టపడ్డానని ఆమె చెప్పుకొచ్చారు. "మొదట్లో చిన్న చిన్న పాత్రల నుంచి మొదలుపెట్టి, ఇప్పుడు అద్భుతమైన ప్రాజెక్ట్‌లను ఎంచుకునే స్థాయికి చేరుకున్నాను. ఇదంతా అంత ఈజీగా జరగలేదు" అని ఆమె వివరించారు. ప్రస్తుతం తాను హాలీవుడ్, బాలీవుడ్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తున్నానని, రెండు ఇండస్ట్రీలలోనూ పని చేయడం తనకి ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ప్రియాంక పేర్కొన్నారు. ఇక ఎన్నో ఏళ్ల గ్యాప్ తర్వాత ప్రియాంక మళ్లీ భారతీయ వెండితెరపై కనిపించబోతుండటం విశేషం. అది కూడా మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన 'వారణాసి' చిత్రంతో ఆమె కమ్‌బ్యాక్ ఇస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి ఆమె చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నారు. భారత్‌లో మళ్లీ సినిమాల్లో నటించడం తనకు సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని, ఈ కొత్త ఇన్నింగ్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఆమె తెలిపారు. బాలీవుడ్ నుంచి ఎదురైన చేదు అనుభవాలను పక్కన పెట్టి, ఒక గ్లోబల్ స్టార్‌గా మళ్లీ ఇండియన్ స్క్రీన్‌పై ఆమె మెరవబోతుండటం అభిమానులకు పండగే అని చెప్పాలి.

# బన్నీ కొత్త లుక్.. నెట్టింట మొదలైన క్రేజీ డిబేట్!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైల్ గురించి సోషల్ మీడియాలో ఎప్పుడూ ఒక రేంజ్‌లో చర్చ నడుస్తూనే ఉంటుంది. తన ఏ చిన్న ఈవెంట్‌లో కనిపించినా ఆ ఫోటోలు నిమిషాల్లో వైరల్ అయిపోతాయి. అల్లు శిరీష్ పెళ్లి పనులతో అల్లు వారి ఇల్లు కళకళలాడుతున్న తరుణంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తమ్ముడి కోసం ఒక గ్రాండ్ ప్రీ వెడ్డింగ్ పార్టీని హోస్ట్ చేశారు. ఈ వేడుకలో బన్నీ చాలా డిఫరెంట్ అప్పియరెన్స్‌తో కనిపించారు. అయితే ఈసారి కేవలం స్టైల్ మాత్రమే కాకుండా, ఒక పిక్ విషయంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయి మాట్లాడుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ పిక్‌లో అల్లు అర్జున్ ఒక చేతిలో గ్లాస్, మరో చేతిలో సిగార్ పట్టుకుని ఉన్న ఆటిట్యూడ్ ఇప్పుడు ట్రోల్స్‌కి దారితీస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఒక వర్గం వారు ఈ ఫోటోపై నెగిటివ్‌గా స్పందిస్తున్నారు. గతంలో బన్నీ తనకు ఆల్కహాల్ అలవాటు లేదని చెప్పిన విషయాలను కొందరు ప్రస్తావిస్తూ, ఇప్పుడు ఇలాంటి స్మోకింగ్ అండ్ డ్రింకింగ్ పిక్‌తో కనిపించడంతో నెట్టింట భిన్నంగా స్పందిస్తున్నారు. అయితే దీనిపై బన్నీ ఫ్యాన్స్ మరోలా రియాక్ట్ అవుతున్నారు. ఆ గ్లాసులో ఉన్నది ఆల్కహాల్ కాకపోవచ్చని, అది కేవలం ఒక సాఫ్ట్ డ్రింక్ లేదా జ్యూస్ అయ్యే ఛాన్స్ ఉందని గట్టిగా వాదిస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఒక లీక్డ్ పిక్‌ని పట్టుకుని ఇంతలా ట్రోల్ చేయడం కరెక్ట్ కాదని, అది కేవలం ఒక పార్టీ మూడ్‌లో తీసిన ఫోటో మాత్రమేనని మద్దతు తెలుపుతున్నారు. గ్లాసులో ఉన్నది ఏంటో తెలియకుండా నెగిటివ్ కామెంట్స్ చేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా సెలబ్రిటీల పర్సనల్ లైఫ్‌లోని ఫోటోలు బయటకు వచ్చినప్పుడు ఇలాంటి గందరగోళం కలగడం సహజం. బన్నీని టార్గెట్ చేస్తూ వస్తున్న ఈ పోస్టులు ఇప్పుడు ఎక్కడ చూసినా హల్చల్ చేస్తున్నాయి. పుష్పలాంటి సినిమాల ద్వారా మాస్ ఇమేజ్ ఉన్న బన్నీ, ఇలాంటి బోల్డ్ లుక్‌లో కనిపించడం కొందరికి నచ్చగా, మరికొందరిని మాత్రం నిరాశపరిచింది. ఇలాంటి విభిన్నమైన అభిప్రాయాలతో ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట ఒక పెద్ద వార్‌కి దారి తీసింది. ఈ వివాదం పక్కన పెడితే, బన్నీ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో రాబోయే భారీ ప్రాజెక్ట్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా కోసం చేస్తున్న మేకోవర్‌లో భాగంగానే ఇలాంటి లుక్స్ ట్రై చేస్తున్నారేమో అన్న చర్చ కూడా నడుస్తోంది. ఏది ఏమైనా ఒక చిన్న లీక్డ్ పిక్ కూడా ఇంతలా వైరల్ అవుతుందంటే, బాక్సాఫీస్ దగ్గర బన్నీ క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూసే సోషల్ మీడియా బ్యాచ్‌కి ఇదొక మంచి కంటెంట్ దొరికినట్లయింది. ఏదేమైనా అల్లు అర్జున్ టీమ్ ఈ ట్రోల్స్ పై ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

నిజానికి ఆ గ్లాసులో ఉన్నది ఏంట నేది పెద్ద సస్పెన్స్. తమ్ముడు అల్లు శిరీష్ పెళ్లి వేడుకల హడావిడిలో ఉన్న బన్నీ, ఇలాంటి సోషల్ మీడియా వార్స్‌ని పెద్దగా పట్టించుకోకపోవచ్చు. మరి ఆయనకు సంబంధించిన వారు ఎవరైనా రియాక్ట్ అవుతారేమో చూడాలి.

# భారత మహాసముద్ర నావికా సింపోజియం అధ్యక్ష పదవిని చేపట్టిన భారతదేశం








**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలో జరిగిన 9వ హిందూ మహాసముద్ర నావికా సింపోజియం (ఐఓ ఎన్ఎస్) అధిపతుల సమావేశం, ఐఓఎన్ఎస్ సభ్యులు, పరిశీ లకులు మరియు ఇతర హిందూ మహాసముద్ర తీర దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 33 దేశాల నుండి నావికాదళాల అధిప తులు మరియు సముద్ర భద్రతా సంస్థల అధిపతులను ఒకచోట చేర్చింది. అట్లాంటిక్ నుండి పసిఫిక్ వరకు పాల్గొనడం హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర సహకారం మరియు భద్రతను బలోపేతం చేయడానికి కట్టుబడి సారూప్యత కలిగిన నావికా దళాల పెరుగుతున్న అమరికను ప్రతిబింబిస్తుంది. ఈ వేదికకు ఒక చారిత్రాత్మక క్షణంలో, భారత నావికాదళం రాయల్ థాయ్ నేవీ నుండి ఐఓఎన్ఎస్ అధ్యక్ష పదవిని చేపట్టింది, ఇది 16 సంవత్సరాల తర్వాత భారతదేశం తిరిగి అధికారంలోకి రావడాన్ని సూచిస్తుంది. 2008 నుండి 2010 వరకు ప్రారంభ అధ్యక్ష పదవిని నిర్వహించిన భారతదేశం ఇప్పుడు వృత్తిపరమైన సముద్ర సహకారం కోసం కేంద్ర వేదికగా అభివృద్ధి చెందిన ఫోరమ్‌ను ముందుకు తీసుకువెళుతుంది. నావికాదళ అధిపతి ఐఓఎన్ఎస్ చైర్మన్ అయిన అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, సముద్ర భద్రత, మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనం, సమాచార భాగస్వామ్యం, పరస్పర చర్యపై దాని వర్కింగ్ గ్రూపులను సహకారానికి ప్రధాన డ్రైవర్లుగా బలోపేతం చేయడం ద్వారా ఐఓఎన్ఎస్ యొక్క క్రియాత్మక ఔచిత్యాన్ని బలోపేతం చేయడానికి స్పష్టమైన మరియు ముందుకు సాగే దృష్టిని వ్యక్తపరిచారు. కాన్ క్లేవ్ సమయంలో జరిగిన ముఖ్యమైన పరిణామాలలో సభ్య నావికాదళాల మధ్య వినియోగం, సంస్థాగత కొనసాగింపు మరియు సురక్షితమైన నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి భారత నావికాదళం అప్‌గ్రేడ్ చేసిన ఐఓఎన్ఎస్ వెబ్‌సైట్ ప్రారంభించింది. ఫిలిప్పీన్స్‌ను అబ్జర్వర్‌గా చేర్చారు. ఒమన్ హెచ్ఏడిఆర్‌పై ఐఓఎన్ఎస్ వర్కింగ్ గ్రూప్‌లో చేరింది. ఐఓఎన్ఎస్ కింద సహకార నిశ్చితార్థం యొక్క పరిధిని మరింత పెంచింది. ఫోరమ్ యొక్క సహకార పరిధిని విస్తృతం చేసింది.

ఐఓఎన్ఎస్ మారిటైమ్ ఎక్సర్‌సైజ్ (ఐఎంఇ ఎక్స్) నిర్వహణ, ఐఓఎన్ఎస్ నావికాదళాలు మరియు సముద్ర భద్రతా సంస్థల సిబ్బంది భాగస్వామ్యంతో IOS SAGARను ఐఓఎన్ఎస్ సభ్య దేశాలకు నిరంతరం మోహరించడం మరియు కార్యాచరణ పరస్పర చర్య, వృత్తిపరమైన మార్పిడి మరియు సామర్థ్య మెరుగుదలను పెంచే లక్ష్యంతో నిర్మాణాత్మక సముద్ర సమాచార భాగస్వామ్య వర్క్‌షాప్‌లు మరియు సంభాషణలు వంటి వాటితో సహా భారతదేశం తన పదవీకాలంలో ముందుకు తీసుకెళ్లాల్సిన చొరవలను కూడా వివరించింది. 9వ సమావేశం ఐఓఎన్ ఎస్ పరిణామంలో ఒక కొత్త దశను సూచిస్తుంది. భారతదేశం అధ్యక్ష పదవిని చేపట్టడంతో, ఇది హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్ర స్థిరత్వానికి బలపడిన వేగాన్ని, విస్తరించిన నిశ్చితార్థాన్ని మరియు లోతైన సమిష్టి నిబద్ధతను సూచిస్తుంది.

## సాంకేతిక విద్యతోపాటు వ్యక్తిగత వికాసం, ముందస్తు నైపుణ్యం అవసరం

### - విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయిన గూగుల్ రీజనల్ డైరెక్టర్, మీడియా సొల్యూషన్ ఆసియా పసిఫిక్ : నిహారిక





**అల్లవరం, (రాజధాని వార్తలు):** విద్యార్థులు సాంకేతిక విద్యపైనే కాకుండా వ్యక్తిగత వికాసం, అడ్వాన్స్ స్కిల్స్ (ముందస్తు నైపుణ్యం) లీడర్ షిప్ క్వాలిటీస్ వంటి స్కిల్స్ కలిగి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని గూగుల్ రీజనల్ డైరెక్టర్ మీడియా సొల్యూషన్ ఆసిఫ్ పసిఫిక్ నిహారిక విద్యార్థులకు సూచించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన రిజొనెన్స్ 2కె 26 యువగళ ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. రిజొనెన్స్ 2కె 26 యువగళ ఉత్సవాలకు నిహారిక ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ) ముఖ్య పాత్రను వివరిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ముందస్తు నైపుణ్యాన్ని (అడ్వాన్స్ స్కిల్స్) కలిగి ఉన్న నాడే పోటీ ప్రపంచంలో ముందుకు సాగగలమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సమయపాలన, సత్ప్రవ ర్తన, నాయకత్వ లక్షణాలు, సంఘీభావం, టీం వర్క్, కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకుంటే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలుగుతారని అన్నారు. రానున్న రోజులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా ప్రభావాన్ని చూపుతోందని తద్వారా సాంకేతిక రంగంలో ఎన్నో మార్పులు వస్తాయని దానికి తగ్గట్టుగా విద్యార్థులు స్కిల్స్ నేర్చుకొని ముందుకు సాగాలన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి తగ్గట్టుగా విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన స్కిల్స్ అలవర్చుకున్న నాడే ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. విద్యార్థిని విద్యార్థులతో ఆమె ముచ్చటిస్తూ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు, సూచనలు ఇచ్చారు. కళాశాల చైర్‌పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ మాట్లాడుతూ కళాశాలలో నిర్వ హించే సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్ర మాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. అనంతరం కళాశాల సావనీర్‌ను ఆవిష్కరించారు. వివిధ ఇంజనీరింగ్ విభాగా లలో రిజొనెన్స్ 2కె 26లో భాగంగా టెక్ టాక్, సమ్మిట్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్టు ఎక్స్ పో, టెక్నికల్ క్విజ్, సర్క్యూట్ బగ్గింగ్, రోబో రేస్ తదితర అంశాలలో సుమారు 1100 మంది విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఆట పాటలతో 2కె 26 యువగళ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన ముగింపు సభకు నందకిషోర్, (చీఫ్ జనరల్ మేనేజర్ - ప్రొడక్షన్, ఆఫ్ షోర్ అసెట్, ఓఎన్జిసి కాకినాడ) ముఖ్య అతిధిగా, రమేష్ రావిపూడి, (జనరల్ మేనేజర్ ప్రొడక్షన్స్, ఆఫ్ షోర్ అసెట్, ఓఎన్జిసి) గౌరవ అతిథిగానూ విచ్చేసి వివిధ సాంకేతిక అంశాలలో ప్రతిభ కనబరచిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ బోనం కనకయ్య, చైర్ పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్, ఈవెంట్స్ కన్వీనర్ డాక్టర్ ఏ.ప్రవీణ్, డాక్టర్ కే రాజశేఖర్, ఏవో ఏవైఆర్ వీ ప్రసాద్, వివిధ శాఖధి పతులు పాల్గొన్నారు.

## కరప విద్యార్థులకు మట్టి నమూనా సేకరణపై అవగాహన కార్యక్రమం





**కరప, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్ష విధానాలపై మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరప మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు విద్యార్థులకు మట్టి నమూనాలు సేకరించే సరైన విధానం, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై వివరించారు.

వ్యవసాయ అధికారి పీకేవీ లక్ష్మి, ఎస్టిఎల్ సామర్లకోట ప్రతినిధులు మట్టి నమూనా సేకరణ, పరీక్ష ప్రక్రియలను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు కే.బాబురావు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం పంటల దిగుబడులు మెరుగుపడాలంటే రైతులు తప్పనిసరిగా భూసార పరీక్ష చేయించుకోవాలని సూచించారు. సమతుల్య పోషకాలు అందే విధంగా ఎరువుల వినియోగం జరగాలని, ఈ విషయంపై విద్యార్థుల ద్వారా రైతులకు అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మట్టి నమూనాలు ఎలా సేకరించాలి, సేకరించిన నమూనా వివరాలను మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాజరాజేశ్వరి, ఏఈఓ వెంకట సతీష్, వీపీఏలు సాయికృష్ణ, ఐశ్వర్య, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## "ఎవరెస్టు బేస్ క్యాంప్" శిక్షణకు రూప సాయిశ్రీ ఎంపిక



**కాజులూరు, (రాజధాని వార్తలు):** ఎవరెస్ట్ బేస్ క్యాంపునకు గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని పితాని రూపా సాయి శ్రీ ఎంపికయ్యారు. హెచ్ ఎం ఎస్ ఎస్ బి సుశీలమణి శుక్రవారం తెలుపుతూ ప్రత్యేక అవసరాల కేటగిరిలో దివ్యంగుల విభాగంలో "ఎవరెస్టు బేస్ క్యాంప్" శిక్షణకు రూపా సాయి శ్రీ ఎంపిక అయిందన్నారు. గండికోటలో 10 రోజులు జరిగిన ఎంపికలో ఈమె ఎంపిక కాగా ఫిబ్రవరి 23 నుండి మార్చి 6 వరకు లడ్డాక్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఎవరెస్టు అధిరోహణకి పంపిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి రూపా సాయిశ్రీకి పాఠశాలలో అభినందన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రూపా సాయిశ్రీని, ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్‌గా వెళుతున్న ఎంజే ప్రకాష్ రెడ్డిలను ఎంఈవో 1 డేవిడ్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివశంకర్, సర్పంచ్ పి ప్రసన్న మౌనిక, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, ఉపాధ్యాయులు పీడీ జి సునీల్ కుమార్, పి గంగరాజు, బి సురేష్, ధనలక్ష్మి, జయశీల, రామలక్ష్మి, రత్న కుమారి అభినందనలు తెలిపారు.

## "విండ్ మిల్ "ద్వారా విద్యుత్ ఉత్పత్తి అభినందనీయం

### - ప్రారంభోత్సవంలో డిసిసిబి చైర్మన్



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** గాలితో విద్యుత్ ఉత్పాదన చేసే "విండ్ మిల్" పరికరాన్ని అందుబాటులోనికి తీసుకు రావడం అభినందనీయమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. పెద్దాపురం పట్టణం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వద్ద సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పద్మశ్రీ డా. సంకురాత్రి చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన రెండు కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే విండ్ మిల్, సోలార్ ప్యానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుమ్మల బాబు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా గాలి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే విండ్ మిల్‌ను, సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను ప్రజలకు అతి చెరువులో తక్కువ విద్యుత్ ఉత్పాదన చేసే పరికరాన్ని లక్షలు ఖర్చు పెట్టి వినియోగంలోకి తీసుకు రావడం చాలా గొప్ప విషయమన్నారు. శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కంటి చూపులు ఇవ్వడం సామాజిక బాధ్యతగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అందరికీ స్ఫూర్తినిచ్చే విధంగా సంకురాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. అదేవిధంగా విద్యుత్ అవసరాలతో పాటు ప్రాంతంలో ప్రజలం దరికీ, భవిష్యత్ తరాల వారికి సోలార్, విండ్ మిల్‌ను ఏర్పాటు ద్వారా విద్యుత్ ఉత్పాదన చేసుకుని విద్యుత్ కొరతను నివారించుకోవడం పాటు, ఖర్చులు తగ్గించుకునేందుకు ఇది ఒక గొప్ప స్ఫూర్తని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కౌన్సిలర్ ఓబుల శెట్టి గున్ని, ధరణికోటా యోహాను, బళ్లమూడి హరికృష్ణ, వంగలపూడి సతీష్, టీడీపీ నాయకులు చల్లా బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### - జూనియర్ కలశాల ఏర్పాటుకు కృషి చేస్తా : జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి



**గూడూరు, (రాజధాని వార్తలు):** పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులు గూడూరు డివిజన్ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేరొన్నారు. గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులు సరస్వతీ పూజ నిర్వహించారు. సరస్వతీ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రావణి రెడ్డి పిల్లలను ఆశీర్వదించి హాల్ టికెట్లను అందించారు. అలాగే పాఠశాలకు క్రీడా సామాగ్రి అందించిన విశ్రాంతి నావీ ఉద్యోగి భాస్కరరెడ్డికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఇంకా ఆమె చెన్నూరు గ్రామంలో చుట్టూ ఉన్న గ్రామాల నుండి విద్యార్థినులు ఈ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుతున్నారని ఎంతోమంది ఆర్థిక స్థోమత లేక పై చదువులకు కార్పొరేట్ కాలేజీలకు పంపలేకపోతున్నారని, ఈ విషయాన్ని మన శాసనసభ్యులు పాసిం సునీల్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లి జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ పాఠశాల హెచ్ఎం మామోల, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు ఎవరిచ్చారు

## - సమగ్ర విచారణకు సిపిఎం డిమాండ్



**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుమల కొండపై 5 బిగ్ క్యాంటిన్లు, 5 జనతా క్యాంటిన్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించ కుండా గత విధానాలకు భిన్నంగా ఆన్లైన్ టెండర్లు రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించటం, డిప్ పద్ధతిని అమలు జరపటం పలు అనుమానాలకు తావిస్తున్నది. దీనిపై సమగ్ర విచారణ జరిపించా లని సిపిఎం శుక్రవారం డిమాండ్ చేసింది హోటళ్లు 10 సంవత్స రాలు నడిపిన అనుభవం, విడి, విడిగా 10 రెస్టారెంట్లు వివిధ ప్రాంతాలలో వెజిటేరియన్ హోటల్స్ నడిపి ఉండాలని అర్హతలు గా నిర్ణయించారు. తిరుమల స్థానికులెవ్వరికీ రాని విధంగా నిబం ధనలు రూపొందించారు. దేశంలోని పెద్ద సంస్థలు టెండర్లలో పాల్గొన్నాయి. 31 మందిని అర్హులుగా ప్రకటించారు. తరువాత పరిశీలనలో 26 మందిని అనర్హులుగా తెలిపారు. బిగ్ క్యాంటిన్లు 5 ఉండగా 5 మందిని అర్హులుగా తేల్చి 5 మందికి డిప్ పద్ధతిలో హోటళ్లను కట్టబెట్టారు. టిటిడి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డిప్ పద్ధతిలో ఉదయం 4 గంటల సమయంలో ఎంపికను ప్రకటించారు. దీనిపై కొందరు కోర్టుకెళ్లారు, గత 8 నెలలుగా హోటళ్లు నడపటం లేదు ప్రస్తుతం 10 హోటళ్లు మూసివేసి ఉ న్నాయి. ఈ కారణంగా భక్తులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఎంపిక చేయబడ్డ లైసెన్సుదారులు తమకు కేటాయించిన స్థలాలలో అనుమతించిన మేరకు కాకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు కూల్చివేస్తూ, ఎలివేషన్ కొరకు ప్రయి వేటు వ్యక్తులతో కట్టడాలు నిర్మిస్తున్నారు. అనుమతులు లేకపోయినా తిరుమల కొండపై నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి. తిరుమల కొండకు నిర్మాణ సామగ్రి ఎవరి అనుమతితో తరలిస్తున్నారు. టిటిడి భవనాలలో ఏ మార్పులు జరగాలన్నా ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారుల సమ్మతితో నిర్మాణాలు చేపడుతుంది. దీనికి భిన్నంగా ప్రయి వేటు వ్యక్తులు నిర్మాణాలు ఎలా చేపడుతున్నారో టిటిడి సమాధానం చెప్పాలి. ఎంపిక కాబడిన ఓ హోటల్కు బినామీగా టిటిడి ఉన్నతాధి కారి మిత్రుడు ఉన్నారని, మరో హోటల్కు ఓ బోర్డు సభ్యుడు బంధువు ఉన్నారని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. పెద్ద పేరున్న సంస్థల పేరిట లైసెన్సు పొందిన వారికి సూచించిన అర్హతలు లేవు. బార్ అండ్ రెస్టారెంట్, నాన్వెజ్ రెస్టారెంట్లు నడుపుతున్న దంతూరి గ్రూఫ్ అఫ్ హోటల్స్, హైదరాబాద్ వారికి, క్యాటరింగ్ సంస్థగా ఉన్న ప్రిజం హోస్పిటా లిటీ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్, హైదరాబాద్ వారికి, రెస్టారెంట్లే లేని శ్రీసుఖసాగర్ హాస్పిటాలిటి సర్వీసెస్ ముంబయి వారికి, త్రివర్గ ఫుడ్ అండ్ బేవరేజెసు, రాఘవేంద్ర వెజ్ రెస్టారెంట్, హైదరాబాద్, శ్రీదేవి హాస్పిటాలిటీ, ముంబయి, అడ్రస్సే లేని పృథ్వీ హాస్పిటాలిటీ సర్వీసెస్, పూణె వారికి, డాబా హోటల్ను నిర్వహిస్తున్న సంతోష్ డాబా, హైదరాబాదు వారిని బిగ్ క్యాం టిన్లు, జనతా హోటళ్లకు ఎంపిక చేశారు. పేర్లు వీరివి బినామీలు వేరే ఉన్నారు. పై పేర్కొన్న విషయాలు బహిరంగ రహస్యాలే అయినా టిటిడి విజిలెన్స్ కిమ్మనటం లేదు. ఏళ్ల తరబడి హోట ళ్లు నిర్వహిస్తున్న స్థానికులు ఒక్కడంటే ఒక్కడు కూడా అర్హత సాధించక పోవటానికి వెనుక ఉన్న కారణాలపై ప్రభుత్వం ప్రకటన చేయాలి. అధికార పార్టీ అండదండలతో సాగిన ఈ వ్యవహారానికి ఫుల్ స్టాప్ పెట్టి, టెండర్లను రద్దు చేసి పారదర్శకంగా టిటిడి వ్యవహరించాలి. భక్తుల అవసరాలను తీర్చటానికి 'రీ' టెండర్లు పిలిచి ప్రక్షాళన చేపట్టాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తున్నారు ఆక్రమణలకు పాల్పడి భారీగా జరిమానా వేయించుకున్న సన్ని ధానం బిగ్ క్యాంటీన్పై టిటిడి బోర్డు పెద్దలకు ఎందుకంత ప్రేమో? వెల్లడి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. మార్వెల్ హాస్పిటాలిటీ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్, హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న హోటల్లో ధరలు భారీగా వసూలు చేస్తున్నా రని ఆరోపణలు రావటంతో కొంత కాలం మూసివేశారు. ఇదే హోటల్ యాజమాన్యం తమకు ఇచ్చిన స్థలం కాకుండా అద నంగా టిటిడ్ స్థలాన్ని ఆక్రమించి, నిర్మాణాలను, షెడ్లను కట్టింది. టిటిడి ఇంజనీరింగ్ విభాగం తనిఖీలలో ఈ విషయం బయట పడింది. దీనిపై జరిమానాతో పాటు, ప్రతినెలా లైసెన్సు ఫీజు రూ. 27,37,600తో పాటు అదనంగా రూ. 7,43,336లు చెల్లిం చాలని టిటిడి నో జారీ చేసింది. ఆక్రమణలకు పాల్పడిన హోటల్ లైసెన్సు రద్దు చేయాలని టిటిడి సూచించింది. పట్టించుకోని హోటల్ యాజమాన్యం నెలవారీ చెల్లించాల్సిన మొత్తం కూడా చెల్లించకుండా రూ. 3 కోట్ల 2 టిటిడికి ఫిబ్రవరి నాటికి బకాయి పడింది. భక్తుల నుంచి అధిక ధరలు వసూలు చేయటం, టిటిడి స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టటం, తాము చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన సంస్థ పట్ల టిటిడి బోర్డు దయార్ద్ర వ్యవహరించినట్లు ఇటీ వల వెల్లడైంది. మార్వెల్ హోటల్ యాజమాన్యం చేసిన తప్పుల న్నింటిని కనబరుస్తూ టిటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటీవల బోర్డుకు ప్రతిపాదిస్తే చర్యలు తీసుకోవలసిన బోర్డు పెద్దలు ఇకపై ఇలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకో వాలని హెచ్చరిక చేస్తూ, జరిమానా కట్టాల్సిన అవసరం లేదని, నిర్ణయించిన ఫీజును పెండింగ్ లేకుండా చెల్లించాలని తీర్మా నం చేయటం దారుణం, టెండర్ షెడ్యూళ్లలో, టిటిడి నిబంధన లలో పేర్కొన్న వాటికి పూర్తి భిన్నంగా తప్పుడు వ్యవహారాలు నడిపిన మార్వెల్ హాస్పిటాలిటీ సర్వీసెస్, హైదరాబాద్ కంపెనీపై టిటిడి బోర్డుకు, ఉన్నతాధికారులకు ఎందుకంత ప్రేమో వెల్లడి చేయాలి. ఈ తప్పుడు వ్యవహారంపై విచారణ జరిపి కఠినంగా వ్యవహరించాలని సిపిఎం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది. ఈ మీడియా సమా వేశంలో సిపిఎం నేతలు కందారపు మురళి, సుబ్రమణ్యం, వేణుగో పాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల వారి జయంతిని అధికారికంగా చేపట్టాలి

## - కాపు పొలిటికల్ జేఏసి రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస రావు



**ఒంగోలు, (రాజధాని వార్తలు):** దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష కీర్తిని ప్రపంచ నలుమూలల వ్యాప్తింపజేసిన ప్రజ్ఞా శాలి, దక్షిణ భారత రాజ్య పురుషుడు, విజయనగర సామ్రాజ్య వల్లభుడు శ్రీకృష్ణ దేవరాయలు జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ప్రభుత్వాన్ని కోరడం హర్షించదగిన విషయమని, ఈ ఆలోచన కాపు, బలిజ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులకు కలగకపోవడం శోచనీయమని కాపు పొలిటికల్ జే.ఏ.సి.కన్వీనర్ వేల్పూరు. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవ రాయల వారి విగ్రహం ఏర్పాటుకు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కృషి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే ఈ విషయంలో కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గాలకు సంబంధించిన ఏఒక్క ఎమ్మెల్యే గాని, ఎంపి గాని, ఎమ్మెల్సీ గాని, మంత్రి గాని దక్షిణ భారత చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు జయంతి విషయంలో ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండటం శోచనీయమన్నారు. కాపు, బలిజ వర్గాలకు కులం లేకపోతే రాజకీయ భవిష్యత్తు లేదనీ, రాష్ట్రం లో కమ్మ, రెడ్డి వర్గీయులను చూసి నేర్చుకోవాలని తాము కోరు తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కృష్ణదేవ రాయ జయంతి నిర్వహించకపోవడం భారతావనిలో ఉన్న కాపు - బలిజ సమాజానికే చిన్న చూపుగా ఉందని ఆయన అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన విధంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# గిరిజన విద్యార్థులకు విద్యే ఉజ్వల భవిష్యత్తు


**కావలి, (రాజధాని వార్తలు):** సమాజంలో పేదరికంలో జీవిస్తున్న గిరిజన పిల్లలకు విద్యే ఉజ్వల భవిష్యత్తుకు మార్గమని కావలి లోక్ అదాలత్ సభ్యులు యం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలోని గిరిజన గురు కుల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్య యొక్క ప్రాము ఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాలకొండ రెడ్డి మాట్లాడుతూ గిరిజ నులు ఇంకా అభివృద్ధికి దూరంగా పేదరికంలో జీవిస్తున్నారని తెలిపారు. వారి జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లలను పాఠశా లల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. విద్య ద్వారా గిరిజన పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆయన అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని కోరారు. అలాగే బాల్య వివాహాల నిషేధంపై తల్లిదండ్రులు, విద్యార్థులు



అవగాహన పెంచు కోవాలని సూచించారు. మద్దూరుపాడు గ్రామ మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ మాట్లాడుతూ చిన్నారులు బాల కార్మికులుగా మారకుండా గురుకుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించి చదివించాలని తల్లిదండ్రులను కోరారు.

# హెల్మెట్ ధరించండి..మీ ప్రాణాలను కాపాడుకోండి : సీఐ రామయ్య

**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి పట్టణం ఎంఆర్ పల్లి కూడలి సమీపంలో గల పద్మావతి మహిళా యూనివర్సిటీకి వెళ్లే నూతన రోడ్డు మార్గంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్ సీఐ ఎం.రామయ్య, ఎస్సై టి.సుబ్బారెడ్డి మరియు సిబ్బంది కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎం. రామయ్య మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం నేరమని అటు వంటి వారికి 1000 రూపాయలు జరిమానా విధిస్తున్నామని, పదేపదే హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారి ద్విచక్ర వాహనాన్ని సిస్ చేసే అవకాశం లేకపోలేదని సందర్భంగా తెలిపారు. అన్నిటి కంటే విలువైనది ప్రాణమని అటువంటి ప్రాణాన్ని రక్షించుకోవా లంటే ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రాణా లను కాపాడుకోవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి వారికి కౌన్సిలింగ్ ఇస్తూ ప్రాణాల యొక్క విలువను తెలియజేస్తు న్నామని, అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా



పాటించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అదేవిధంగా నో హెల్మెట్ నో పెట్రోల్ అనే నినాదం ఇప్పటికీ అమల్లో ఉందని తప్పనిసరిగా హెల్మెట్ ఉంటేనే పెట్రోలు పోస్తారని ఈ సందర్భంగా మరొకసారి తెలి పారు. హెల్మెట్ ధారణ అవగాహన కార్యక్రమాలపై కాలేజీల్లో మరియు వివిధ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి మీ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ అవగాహన కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్ సిఐ రామయ్య, ఎస్సై సుబ్బారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల పండుగకు ప్రత్యేక ఏర్పాట్లు... 2,500 మంది విద్యార్థులు హాజరు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం నియోజకవర్గ స్థాయిలో ఈనెల 22వ తేదీ ఆదివారం నిర్వహించే పిల్లల పండుగలు నియోజకవర్గ పరిధిలోని 100 పాఠశాలల నుంచి 2500 మంది విద్యార్థులు హాజరవుతుండగా వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు పిల్లల పండుగ కమిటీ కోశాధికారి ప్రభాకర వర్మ చెప్పారు. పెద్దాపురం లూథరన్ హై స్కూల్లో పిల్లల పండుగ ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడారు. మునుపెన్నడు, ఎక్కడా లేనివిధంగా పెద్దాపురం నియోజకవర్గంలో పిల్లల పండుగను ఆసక్తికరంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉ దయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు జరిగే కార్యక్ర మంలో విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా 19 రకాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నిమిషం విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో ఆనందించే విధంగా ఈ పిల్లల పండుగను రూపొందించినటి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఉదయం ప్రారంభిస్తారని, సాయంత్రం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, పెద్దాపురం ఆర్డీవో కే శ్రీ రమణ, డీఎస్పీ డి శ్రీహరిరాజు, నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, విద్యాశాఖ అధికారులు విచ్చేసి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్టు చెప్పారు. ఈ పిల్లల పండుగలో పాల్గొని విద్యార్థు లలో విజేతలకు ప్రత్యేక బహుమతులను అందించడంతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరికీ సర్టిఫికెట్లను అం దించనున్నట్టు వారు తెలిపారు. ఈ పిల్లల పండగ కార్యక్రమంలో ఇంకా నమోదు కాని పాఠశాలలో విద్యార్థులు ఉంటే వెంటనే నమోదు చేయించుకోవాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పిల్లల పండుగ ఆహ్వాన పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# గొర్రిపూడి జెడ్పీ హైస్కూల్లో భోజనశాల షెడ్ ప్రారంభం

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం గొర్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన భోజనాల షెడ్ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. సుమారు రూ. 1,32,000 వ్యయంతో ఈ షెడ్ను పాఠశాల ప్రధానోపాధ్యా యుడు వారణాసి రమణ మూర్తి అధ్యక్షతన కూటమి నాయకులు, గ్రామస్తులు, మండల విద్యాశాఖాధికారి ప్రత్తి సత్యనారా యణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేపాటి నాగభద్రకాళి సం యుక్తంగా ప్రారంభోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దాతల సేవాభావాన్ని, ప్రధానోపాధ్యా యుడి చొరవను ప్రశంసించారు. పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు మార్ని శిరీషా విష్ణుమూర్తి కుమారుడు సాయి సంజయ్ రూ. 97 వేలును, మాజేటి గోపాల్ కుమారుడు శ్రీకర్ రూ. 35 వేలును విరాళంగా అందించారు. వారి సహకారంతో మొత్తం రూ. 1,32,000 వ్యయంతో షెడ్ నిర్మాణం పూర్తయింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడేందుకు సమాజ సహకారం అవసరమని, ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు విద్యా ర్థుల భవిష్యత్తుకు మేలు చేస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.జయచంద్ర ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ కె.ధర్మారెడ్డి, ఆర్టిఓ బి.శ్రీనివాసరావు మరియు రేణిగుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ తనిఖీలలో భాగంగా అనధికారికంగా అమర్చిన అధిక కాంతి వెలువరించే ఎల్ఈడి బల్బులు ఇతర వాహనదారుల కంటికి హాని కలిగిం చడమే కాకుండా రోడ్డు ప్రమాదాలకు కారణ మవుతున్న నేపథ్యం లో వాహనదారులకు అవగాహన కల్పించ బడింది. నిబంధనలకు విరుద్ధంగ ఎల్ఈడి అమర్చిన వాహనాలను ఆపి, వాటిని వెంటనే తొలగించారు. అలాగే, భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వాహనదారులను హెచ్చరించారు. ప్రజలందరూ రోడ్డు భద్రత




నియమాలను పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి శారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# కార్మికుల జీవితాల్లో కూటమి వెలుగులు

**అమరావతి, (రాజధాని వార్తలు):** కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదని నమ్మే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్మిక వర్గం జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. కార్మికుల సంక్షేమంపై చంద్రబాబు ముద్ర స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రంలోని భవననిర్మాణరంగ కార్మికులకు కూటమి ప్రభుత్వ పాలనలో మంచి రోజులు రాబోతున్నాయి. నిర్మాణ రంగకార్మికుల ఆదాయం, జీవన ప్రమాణం పెరిగే దిశగా కూటమి సర్కారు అడుగులు వేస్తున్నది. తరతమ భేదం లేకుండా మన కార్మికులకే కాదు.. ఇతర రాష్ట్రాల కార్మికులకు ఉపాధి కల్పిస్తూ వారిని అక్కున చేర్చుకొని కార్మిక పక్షపాతి అయ్యారు చంద్రబాబు నాయుడు. చంద్రబాబులాంటి వ్యక్తి దేశ రాజకీయాల్లో ఉండటం వల్లకార్మికవర్గానికి న్యాయం జరుగుతోందనే ధీమా కార్మిక వర్గంలో స్పష్టంగా కనిపిస్తున్నది.. కనీస వేతనాలు రావాలన్నా. హక్కులు అమలుకావాలన్నా అది ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్య'మని కార్మిక సంఘాల నాయకులు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో దేశంలోని అన్ని రంగాల్లోని కార్మికులకు కొండంత ధీమా వస్తుందని చెబుతున్నారు. చంద్రబాబుకు అపార అనుభవం, ఆలోచనతో నిర్మాణ రంగ కార్మికులకు అనేక ప్రయోజనాలు చేకూర్చి.. మంచి రోజులు తీసుకు వస్తున్నారని కార్మికులు సంబర పడుతున్నారు. భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం గత అయిదేళ్ళు గాలికి వదిలేసింది. సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటిని రద్దు చేసింది. నవరత్నాలు పథకంలో కలిపేసి వీరికి పథకాలు అందకుండా చేసింది. పనులు కల్పించకపోగా ప్రోత్సాహకాలను నిలుపుదల



చేయడంతో కార్మికులు ఆకలితో అలమటించాల్సి వచ్చింది. ఐదేళ్ళ వైసీపీ రాక్షస పాలనలో ఇసుక విధానం పేరిట రీచ్‌లను మూసి వేసింది. ఇసుక అందుబాటులో లేకపోవడంతో అప్పట్లో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కార్మికులకు నెలల తరబడి ఉపాధి కరువైంది. కరోనా సమయంలో పనుల్లేక కార్మికులు ఆకలితో అలమటించినా వైసీపి ప్రభుత్వం వారిని ఆదుకోలేదు. భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను సైతం వారి సంక్షేమానికి ఖర్చు చేయలేదు. 2014-19 లో తెలుగుదేశం పాలనలో ఎన్ని పథకాలను అమలు చేసినా నిర్మాణ కార్మికులకు బోర్డు ఇచ్చే ప్రయోజనాలు కొనసాగేవి. జగన్ ప్రభుత్వం నవరత్నాల పేరు చెప్పి ప్రత్యేక పథకాలను నిలిపివేసి కార్మికుల పొట్ట కొట్టింది. అయితే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక ఫోకస్‌ను పెట్టింది. కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపి పూర్వ వైభవం తీసుకు వచ్చే దిశగా అడుగులు వేస్తున్నది. అందులోభాగంగా భవన నిర్మాణ రంగ కార్మికులకు ప్రత్యేక పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది.

**గతంలో 11 పథకాలు ...**

నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం 11 పథకాలను అమలు చేశారు. అయితే గత ప్రభుత్వం కార్మికుల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరించి ఆ పథకాల అమలును నిలుపుదల చేసింది. దీంతో కార్మికులు రోడ్డున పడ్డారు. అంతేకాదు కార్మికుల దరఖాస్తులు కార్మిక శాఖలో పెండింగ్‌లో ఉండడం వల్ల సంక్షేమ పథకాలకు నోచుకోలేక అనేక అవస్థలు పడ్డారు. అయితే భవన నిర్మాణ రంగ కార్మికుల అవస్థలను కళ్ళారా చూసి చంద్రబాబు చలించిపోయారు. ఎలాగైనా వీరి జీవితాలా చంద్రోదయం కావాలన్న ఆలోచనతో సంక్షేమ పథకాల అమలుకు మళ్ళీ శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో భవన నిర్మాణ రంగ కార్మికులకు మంచి రోజులు రాబోతున్నాయి. శ్రామికుల సంక్షేమానికి భవన,ఇతర నిర్మాణదారుల నుంచి ప్రత్యేకంగా వసూలు చేసే ఒక శాతం పన్నును సంక్షేమ బోర్డులో జమచేసి సంక్షేమ పథకాలకు వినియోగించాలనే నిర్ణయం చారిత్మాత్మకమైనదనే చెప్పాలి. అంతేకాకుండా మహిళా కార్మికుల, ఇతర నిర్మాణ రంగ కార్మికుల ఇద్దరు ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందించడంతో బాటు వివాహానికి రూ 40 వేలు ఇవ్వాలన్న చంద్రబాబు ఆలోచన కార్యరూపం దాల్చబోతోంది. అలాగే ప్రసూతి కింద మహిళా కార్మికరాలతో బాటు కార్మికుడి భార్య, ఇద్దరు పిల్లలకు ఆర్థిక సాయం అందించడమే కాక ప్రసూతి కోసం రూ 20 వేలు ఇవ్వాలన్న నిర్ణయంతో చంద్రబాబు కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైంది. కార్మికుల సహజ మరణానికి రూ 60 వేలు అందించడం,అంత్యక్రియలకు మరో రూ20 వేలు ఇవ్వాలన్న కూటమి సర్కారు నిర్ణయంతో కార్మికులకు మరింత భరోసా లభించనుంది.

**కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యత!**

రాష్ట్ర 2026-27 వార్షిక బడ్జెట్‌లో కార్మిక శాఖకు పెద్దపీట వేశారు. ఈ బడ్జెట్‌లో రూ 735 కోట్లను కేటాయించి శ్రామికుల సంక్షేమ బడ్జెట్ అని నిరూపించారు. నూతన కార్మిక కోడ్స్ అమలు, ఇఎస్ఐ ఆరోగ్య సేవల విస్తరణ, అసంఘటిత రంగ కార్మికుల భద్రత బలోపేతం వంటి అంశాలకు ఈ నిధులు వినియోగించడం ద్వారా సంక్షేమం నుంచి సాధికారత దిశగా కార్మిక రంగాన్ని మలచాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిర్మాణాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. గతంతో పోలిస్తే సామాజిక భద్రత వ్యయం, నైపుణ్యాభివృద్ధికి, ఆరోగ్య మౌలిక వసతులు, డిజిటల్ పర్యవేక్షణకు బడ్జెట్‌లో కేటాయింపులు గణనీయంగా పెరిగాయి. కార్మికుల పక్షపాతి చంద్రబాబు పాలనలో కార్మికుల జీవితాల్లో చంద్రోదయ వెలుగులు ప్రసరించాలని ఆశిద్దాం.

**వాసంశెట్టి సుభాష్,**
కార్మిక శాఖమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ఎంఎస్ బేగ్‌ను కలిసిన నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు

**విజయవాడ పశ్చిమ, (రాజధాని వార్తలు):** ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నియమింపబడిన ఎం.ఎస్.బేగుని నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు శనివారం ఉదయం విజయవాడ భవానిపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఛైర్మన్‌గా నియమింపబడిన తర్వాత అధికారికంగా ఠాగూర్ గ్రంథాలయంలో జరిగే ఒక పుస్తకావిష్కరణ సభకు తొలిసారిగా హాజరవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని బేగ్‌ను నవ్యాంధ్ర రచయితల సంఘం



నాయకులు శాలువాతో సత్కరించి, పుస్తకాలను జ్ఞాపికలుగా అందించారు. ఈ సందర్భంగా రచయితలకు గ్రంథాలయాలకు ఉన్న అనుబంధాన్ని ఆయనకు వివరించారు. అనంతరం బేగ్ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.

గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ నాయ కత్వంలో అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ఎన్నో వసతులతో ఉన్నతంగా వేగంగా నిర్మాణం జరగబోతుందన్నారు. ఈ లైబ్రరీలో పుస్తకాలను డిజిటలైజ్ చేసే గొప్ప సౌకర్యం వుండబోతుందన్నారు. రచయితలకూ గ్రంథాలయాలకు మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేకుండా సామరస్యభావంతో అభివృద్ధి దిశగా అడుగులేద్దామని అన్నారు. అందుకు రచయితల సంఘాలు జర్నలిస్టు సంఘాలు తోడ్పాటునందించాలన్నారు. ఎం.ఎస్.బేగ్‌ను కలిసిన వారిలో నవ్యాంధ్ర రచయితల సంఘం జనరల్ సెక్రెటరీ కలిమిశ్రీ, అభివృద్ధి కమిటీ కన్వీనర్ యేమినేని వెంకట రమణ, కోశాధికారి చొప్పా రాఘవేంద్రశేఖర్, జిల్లా నాయకులు విష్ణుభొట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan